




# మనం

చిత్తూరు | తిరుపతి | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

8 పేజీలు

బుధవారం 25, సెప్టెంబరు 2024










# ఇది పనిచేసే మంచి ప్రభుత్వం

**పాలకుల చేత పనిచేయించుకోండి**

**మీ అభ్యున్నతికి మీరే బాటలు వేసుకోండి..**

**పల్లె ప్రాంతాల భవిష్యత్తుకు పునాదులేయండి**

**పనిచేయని అధికారులను ఉపేక్షించం**

**అన్ని వర్గాల అభ్యున్నతే మా ధ్యేయం..**

**ప్రజలకు సేవ చేసేందుకు మేము సిద్ధంగా ఉన్నాం**

**ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో చిత్తూరు ఎంపి దగుమళ్ళ..**

రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఇది పనిచేసే మంచి ప్రభుత్వమన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు .

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వుంది రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం పూతలపట్టు నియోజకవర్గం,ఐరాల మండలం, నాంపల్లి గ్రామంలో.. పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ అధ్యక్షతన జరిగిన "లిఇది మంచి ప్రభుత్వం" "ప్రజా వేదిక" కార్యక్రమానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

అంతకు ముందు నాంపల్లి గ్రామానికి చేరుకున్న చిత్తూరు ఎంపీకి.., పూతలపట్టు ఎమ్మెల్యే.., మండలాధ్యక్షుడు గిరిధర్ బాబు, ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్,జనసేన పార్టీ మండలాధ్యక్షుడు పురుషోత్తం, బిజేపి నేత రాజేష్, టిడిపి మహిళా నేత లత, జెట్పిటిసిలు, సర్పంచులు, ఎంపిడివో,ఎంఆర్వో , ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం నాంపల్లి సభా ప్రాంగణంలో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు , ఎమ్మెల్యే మురళీమోహన్ మొక్కలు నాటారు.

తర్వాత ప్రజా వేదిక కార్యక్రమంలో ఏర్పాటు చేసిన తెలుగు దేశం పార్టీ స్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ యన్టీఆర్ చిత్ర పటానికి పుష్పాలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాంపల్లి గ్రామవాసి సాగునీరు కోసం రైతులు పడుతున్న ఇబ్బందులు, చెరువులకు నీరందించే కాలువలు ఆక్రమణకు గురి కావడం, తద్వారా చెరువులకు చేరవలసిన నీరు చేరకపోవడంతో రైతన్నలు పడుతున్న ఇక్కట్లను ఎంపీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఇందుకు వారు సానుకూలంగా స్పందించారు. నాంపల్లి ప్రజల విజ్ఞప్తిని తాము తీవ్రంగా పరిగణిస్తామని, సాగునీరును అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని వారు ఆ ప్రాంత ప్రజలకు హామీ ఇచ్చారు.

అనంతరం జరిగిన ప్రజా వేదిక సమావేశంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడారు. వంద రోజులలో ప్రజాప్రతినిధులుగా తాము ఏమి చేసామో ప్రజలే చెప్పాలన్నారు. ప్రజా ఆశీర్వాదంతో గెలుపొందిన తాము ఇప్పటివరకు బాధ్యతతో ప్రజలకు సేవకుల్లా పనిచేస్తున్నామన్నారు. సామాజిక వర్గాల థామాషా ప్రకారం భారత రాజ్యాంగం కల్పించిన ఫలాలను అందరికీ సమానంగా అందేటట్లు

## పారదర్శక పాలన ఎన్డీఏ కూటిమి ప్రభుత్వ లక్ష్యం

**మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ**

తిరుపతి: పారదర్శక పాలన ఎన్డీఏ కూటమి లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ అన్నారు. ప్రజల సమస్యలను తీర్చడమే ప్రభుత్వ మొదటి కర్తవ్యమని ఆమె చెప్పారు. మంగళవారం సాయంత్రం ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం రైల్వేకాలనీలో జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలు బాధలు పడ్డారని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ఏ వర్గము ఇబ్బంది పడకుండా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పని చేస్తోందని ఆమె తెలిపారు. శ్రీవారి పాదాల చెంత ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసి కోనేటిలో మునిగి ప్రమాణం చేస్తే చేసిన పాపాలు పోవని టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ విమర్శించారు. కార్పోరేషన్ ఎన్నికల్లో బాక్సులు మార్చుకుని గెలిచిన కార్పోరేటర్లను వదిలిపెట్టే ప్రశక్తే లేదని ఆయన హెచ్చరించారు. కొంత మంది అధికారులు అటు ఇటు పార్టీలు మారి భజన చేసిన వాళ్ళు ఎన్డీఏ కూటమి నేతలతో సఖ్యతగా వ్యవహరించాలని ఆయన కోరారు. కార్పోరేషన్ నిధులన్నీ భూమన అభినయ్ రెడ్డి దోచుకున్నారని ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఆరోపించారు. శ్రీవారి కైంకర్యాలలో అవినీతికి పాల్పడిన వారికి భగవంతుడు సరైన శిక్ష విధిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్పోరేటర్ ఆర్సీ మునికృష్ణ, టిడిపి క్లస్టర్ ఇన్చార్జీలు మునిశేఖర్ రాయల్, పుష్పావతి, మన్యం శ్రీనివాసులు, ఆర్సీ శ్రీనివాస్, ఊట్ల సురేంద్ర నాయుడు, మహేష్ యాదవ్, జనసేన నాయకులు పొలకల మల్లిఖార్జున్, రాజా రెడ్డి, మునస్వామి, రాజేష్ ఆచ్చారి, సుబ్బారాబు, బాలాజీ, సాయిదేవ్ యాదవ్, బాలాజీ, వెంకటరమణా రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## కట్టమంచి చెరువు సుందరీకరణకు చర్యలు..

**పరిశీలించిన ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్**



(చిత్తూరు,సెప్టెంబర్24 మనం న్యూస్):చిత్తూరు కట్టమంచి చెరువు సుందరీకరణకు తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెరువు కట్టను పరిశీలించారు. మంగళవారం సాయంత్రం కట్టమంచి చెరువు, కట్ట ప్రాంతాలను పరిశీలించారు. ఆర్టీసీ బస్టాండ్ వైపు బలహీనంగా ఉన్న కట్ట ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి, చెరువులు సుందరీకరణ చేయడంపై చర్చించారు. చెరువులో కూడికతీత పనులు చేపట్టడం,కట్టను బలోపేతం చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. చెరువు సుందరీకరణ పనులపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. నగరంలోని ముఖ్యమైన ప్రాంతాలు, భవనాలు అభివృద్ధి కోసం చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, ఇరిగేషన్ ఎస్ఈ విజయకుమార్ రెడ్డి, కమిషనర్ పి. నరసింహ ప్రసాద్,మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## బ్యాంకర్లు వ్యవసాయం, విద్య, ఎం.ఎస్.ఎం.ఈ, ప్రాదాన్యత రంగాలకు

# లక్ష్యం మేరకు రుణాలు మంజూరు చేయాలి







**తిరుపతి పార్లమెంటు సభ్యులు గురుమూర్తి**

**విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి బ్యాంకర్లు రుణాలను మంజూరు చేయాలి: జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్**

తిరుపతిటౌన్, సెప్టెంబర్ 24 : బ్యాంకర్లు వ్యవసాయం, విద్య, ఎం.ఎస్.ఎం.ఈ వంటి ప్రాదాన్యత రంగాలకు లక్ష్యం మేరకు రుణాల మంజూరు చేసి అభివృద్ధికి తోడ్పడాలని తిరుపతి పార్లమెంటు సభ్యుడు గురుమూర్తి బ్యాంక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు తిరుపతి పార్లమెంటు సభ్యులు గురుమూర్తి, జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ఎల్డీఎం విశ్వనాథ రెడ్డి, ఆర్బిఐ ఎల్ డి ఓ పూర్ణిమ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ రాంప్రసాద్, వివిధ బ్యాంకు అధికారులుతో కలిసి జిల్లాస్థాయి రివ్యూ కమిటీ (%ఴూ=ఴ%) సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ.. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వ్యవసాయం, విద్య, ఎం.ఎస్.ఎం.ఈ తో పాటు విద్యా రంగానికి కూడా అధిక ప్రాదాన్యతనిస్తూ బ్యాంకర్లందరూ రుణాలను మంజూరు చేయాలని, ఎలాంటి అలసత్యం వహించరాదని తెలిపారు. బ్యాంకర్లు విద్యారంగాన్ని ప్రాధాన్యతగా తీసుకొని రుణాలు మంజూరు చేయడం వలన విద్యార్థులు ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని తెలిపారు. కావున బ్యాంకర్లు నిర్దేశించబడిన లక్ష్యాలను అందిపుచ్చుకోవాలని తెలిపారు.

జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రాధాన్యత రంగాలైన వ్యవసాయం, విద్య, ఎం ఎస్ ఎం ఈ వంటి రంగాలే కాకుండా విద్యారంగానికి కూడా అధిక ప్రాధాన్యత ఇస్తూ సకాలంలో రుణాలను మంజూరు చేయడంలో ఎలాంటి జాప్యం చేయరాదని తెలిపారు. ప్రధానమంత్రి స్వా నిది, స్వయం సహాయక సంఘాలు, టిడ్కో గృహాలు, బ్యాంకు లింకేజ్ రుణాలకు సంబంధించిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా గ్రౌండింగ్ పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో ఫైనాన్స్ లిటరసీ కార్యక్రమంలో భాగంగా డిజిటల్ లావాదేవీల పై ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రత్యేక శిబిరాలను నిర్వహించాలని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్టాండ్ అప్ ఇండియా, ముద్ర వంటి ప్రభుత్వ పథకాలను లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో నాబార్డ్ డి.డి.ఎం సునీల్, డిఆర్డిఏ పి డి ప్రభావతి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చెన్నయ్య, మెప్మా పి డి రాధమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన రూప్ కుమార్ యాదవ్



నెల్లూరు, మనం న్యూస్ : అమరావతి లోని సచివాలయంలో తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తో నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ పి. రూప్ కుమార్ యాదవ్ అమరావతి లో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రూప్ కుమార్ ను ఆయన ఆప్యాయంగా పలకరించారు.

## ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డిని కలిసి వైఎస్సార్ సీపీ నాయకులు



నెల్లూరు,మనం న్యూస్ :వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ని కలిసి మంగళవారం వైఎస్సార్ సీపీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు .వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, ఇతర వై సి పి ముఖ్య నాయకులు కలిసి అభినందనలు తెలిపారు.

# వంద రోజుల్లో ఐదేళ్ల అభివృద్ధికి పునాదులు

**త్వరలో బుచ్చి పట్టణంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు.**

**అక్రమార్కులను ప్రోత్సహించను.**

**ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**




నెల్లూరు, మనం న్యూస్: అభివృద్ధి పనులు అడగండి చేస్తాను అవినీతి అక్రమాలను మాత్రం సహించే ప్రసక్తి లేదని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. బుచ్చి మున్సిపల్ చైర్పర్సన్ మోర్ల సుప్రజ ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. స్థానిక మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆమె స్థానిక కౌన్సిలర్లతో కలిసి 14, 17 వార్డులలో ఇంటింటికి తిరిగి చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.

అనంతరం బుచ్చిరెడ్డి పాళెం టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పని చేయడం సంతోషంగా ఉందన్నారు. బుచ్చి పట్టణంలో ఎన్నికలకు ముందు తనతో కలిసి నడిచిన నాయుకులున్నారని ఎన్నికల తరువాత తనతో కలిసి నడుస్తున్న నాయకులున్నారని విభేదాలకు తావివ్వకుండా ఐకమత్యంతో పని చేస్తూ బుచ్చి పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. గ్రావెల్ తవ్వకాలు ఇసుక అమ్మకాలు లాంటి ఇల్లీగల్ సిఫారసులు తన వద్దకు తేవద్దని నాయకులను ఘాటుగానే హెచ్చరించారు. ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల మన్ననలు పొందేలా పని చేయాలని నాయకులకు హితోపదేశం చేసారు. అక్రమ సంపాదనకు పాలపడవద్దని తన విజయం కోసం పని చేసిన నాయకులకు సక్రమ మార్గంలోనే తానూ న్యాయం చేస్తానన్నారు.

గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి పోయినా ఎటువంటి అవాంతరాలు లేకుండా సంక్షేమ పథకాలు కొనసాగించడం చంద్రబాబు నాయుడు సమర్థతకు కొలమానమన్నారు. ఎన్నికలలో యిచ్చిన ప్రతి హామీ దశల వారీగా అమలు జరుగుతుందన్నారు. దీపావళికి ఉచిత సిలెండర్లు, నవంబర్ డిసెంబర్ నెలలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం తదితర ఎన్నికల హామీలను అమలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. అటు నాయకులు ఇటు అధికారులను సమన్వయం చేసుకుంటూ విజయవాడ వరదల సందర్భంగా సహాయక చర్యలు పర్యేక్షించిన చంద్రబాబు నాయుడు నాయకత్వ పటిమ అమోఘమన్నారు. క్రైసిస్ మేనేజ్మెంట్ చేయడంలో చంద్రబాబు నాయుడు కి మించిన వారు లేరన్నారు. 100 రోజులలో ఐదేళ్ల ప్రగతికి చంద్రబాబు నాయుడు పునాదులు వేశారన్నారు. మెగా డిఎస్సి ఫైల్ పై తొలి సంతకం చేసి అతి త్వరలోనే 16, 430 మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు యివ్వడం చంద్రబాబు నాయుడు విశ్వసనీయతకు నిదర్శనమన్నారు. బుచ్చి పట్టణంలో త్వరలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నట్టు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ చైర్పర్సన్ మోర్ల సుప్రజ. మున్సిపల్ కమీషనర్ చంద్రశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు నాగరాజు, నస్రీన్, శ్రీదేవి, టిడిపి బుచ్చి అర్బన్ అధ్యక్షులు ఎం వి శేషయ్య, టిడిపి బుచ్చి మండల ఇంచార్జ్ అడపాల అనీష్ రెడ్డి, టిడిపి నాయకులు యర్రంరెడ్డి గోవర్ధనరెడ్డి, ఏటూరి శివరామ కృష్ణారెడ్డి, నెల్లూరు ప్రభాకర్ రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణ రెడ్డి, బిజెపి నాయకులు కాసా శ్రీనివాసులు జనసేన నాయకులు గుడి హరి కుమార్ రెడ్డి, మాధవ్, శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగ కల్పనకు భవిష్యత్తులో మరిన్ని జాబ్ మేళాలు..





### సద్వినియోగం చేసుకోండి : జిల్లా కలెక్టర్

(చిత్తూరు, సెప్టెంబర్ 24 మనం న్యూస్): యువతకు ఉద్యోగ కల్పనకు భవిష్యత్తులో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించడం జరుగుతుందని యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.

మంగళవారం జిల్లా సచివాలయంలోని డి ఆర్ డి ఏ మీటింగ్ హాల్ నందు డి ఆర్ డి ఏ ఆధ్వర్యం లో నిర్వహించిన జాబ్ మేళా కు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పన లో భాగంగా సీడాప్ %-% డి ఆర్ డి ఏ ద్వారా సంయుక్తంగా జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని ఈ జాబ్ మేళాలో డైకిన్ ఎయిర్ కండిషనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ముత్తూట్ గ్రూప్, యంగ్ మైండ్స్ టెక్నాలజీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఏ జి ఎస్ హెల్త్ సర్వీసెస్, ఖజానా జువెలరీస్ ప్రైవేట్ లిమిటెడ్, క్రియా టెక్నాలజీస్ సంస్థలు పాల్గొన్నాయని అన్నారు. యువత ప్రభుత్వ, బ్యాంకింగ్, ప్రైవేట్ ఉద్యోగాలు లాంటివి సాధించే వరకు నిరంతరం ప్రయత్నిస్తుండాలని అన్నారు. భవిష్యత్తులో జాబ్ మేళా ద్వారా మరింత మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్న ఉద్యోగమైనా నిజాయతీతో పని చేయాలని, చేస్తున్న పనిలో నైపుణ్యాలు మెరుగు పరచుకోవాలన్నారు. ఈ జాబ్ మేళాకు 190 మంది అభ్యర్థులు హాజరు కాగా 88 మంది ఉద్యోగాలు పొందారని, ఇందులో డైకిన్ ఎయిర్ కండిషనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కు 7 మంది, ముత్తూట్ గ్రూప్ కు 20 మంది, యంగ్ మైండ్స్ టెక్నాలజీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు 24 మంది, ఏ జి ఎస్ హెల్త్ సర్వీసెస్ కు 8 మంది, ఖజానా జువెలరీస్ ప్రైవేట్ లిమిటెడ్ కు 15 మంది, క్రియా టెక్నాలజీస్ కు 14 మంది ఎంపిక కాబడ్డారన్నారు. ఎంపిక కాబడ్డ వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నియామకపు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి జే డి ఎం సరితా రెడ్డి, వివిధ ప్రైవేట్ సంస్థల హెచ్ ఆర్ లు, సీడాప్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ముందుకు ఇది మంచి ప్రభుత్వం"కార్యక్రమం

### ఎంపీ దగ్గుమళ్ల, పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్

### కూటమి ప్రభుత్వం 100 రోజుల విజయాలను ఇంటింటికి వెళ్ళి ప్రజలకు వివరించిన ఎంపీ, ఎమ్మెల్యే..

### అధికారులు ఎవరైనా సక్రమంగా పని చేయకపోతే ఉపేక్షించేది లేదు..




ఐరాల సెప్టెంబర్ 24 మనం న్యూస్. ప్రజల సమస్యలను తప్పక పరిష్కరించేందుకు కృషి చేస్తాం. ప్రభుత్వఅధికారుల ఎవరైనా సక్రమంగా పని చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేసినట్లు తమ దృష్టికి వస్తే ఉపేక్షించేది లేదని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్ రావు గారు, పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకున్న నేపథ్యంలో మంగళవారం ఉదయం ఐరాల మండలం, నాంపల్లి గ్రామంలో "ఇది మంచి ప్రభుత్వం " అనే కార్యక్రమం ద్వారా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్ రావు గారు, పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్ గారులి నాంపల్లె గ్రామంలో ఇంటింటికి వెళ్ళి 100 రోజుల్లో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలను పంచి పెట్టారు. రైతాంగానికి ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ అనుసంధానం చేయాలని ఎంపీ,శాసనసభ్యులను రైతులు కోరారు. దీనిపై స్పందించిన వారు అతి త్వరలోనే ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ అనుసంధానం చేసి రైతులకు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్ రావు గారు, పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ గారు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం 100 రోజుల్లో సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేస్తున్నామని, ఎన్నికల హామీల్లో ఒక్కొక్కటిగా నేరవేర్చడంతో పాటుగా అవి ప్రజలకు చేరుతుందో లేదో అని నేరుగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజలను అడిగి తెలుసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు ఉన్న ప్రతి సమస్యనజ పరిష్కరించడంలో మేము ఎప్పుడూ ముందు ఉంటామని, చెప్పిన విధంగానే ఫించన్ ను పెంచి అందిస్తున్నామని, ఇక నాంపల్లి పంచాయతీలోని చెరువులు నిండేందుకు అవసరమైన కెనాల్స్ మరమ్మత్తులు చేసి నీటిని అందిస్తామని హామీ ఇచ్చారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ప్రభుత్వం ఏర్పడిన వంద రోజులలో ఇది మంచి ప్రభుత్వమని ప్రజల నుంచి విశేష స్పందన

### గాజుల ఖాదర్బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి

### కుప్పం నియోజకవర్గ పరిశీలకులు





కుప్పం సెప్టెంబర్ 24 మనం న్యూస్: కుప్పం మున్సిపాలిటీ సంబంధించి 14 .. 15వ వార్డుల నందు ఇది మంచి ప్రభుత్వం. కార్యక్రమం ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన శుభ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి కుప్పం నియోజకవర్గం పరిశీలకులు గాజుల ఖాదర్బాషా మాట్లాడుతూ.... ప్రభుత్వం ఏర్పడిన వంద రోజులలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళు తుందన్నారు. గతంలో ఎవరు చేయని విధంగా కేవలం 100 రోజుల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తోందన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా కేవలం వంద రోజుల కాలంలోనే ప్రజల సమస్యలు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. గత జగన్ రెడ్డి ప్రభుత్వం వేసిన చెత్త పై పన్ను గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు తొలగించారన్నారు దీపం పథకం కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఇచ్చిన మాట ప్రకారం గా దీపావళిన మొదటి సిలిండర్ ఇచ్చుటకు చంద్రబాబు నాయుడు గారు శ్రీకారం చుట్టారని తెలిపారు డ్వాక్రా సంఘాలకు ఐదు లక్షల నుండి 10 లక్షలు వరకు పెంచిన ఘనత కూడా చంద్రబాబు నాయుడు గారిదే అన్నారు రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల్లో సాధించిన విజయాలు, ప్రగతిని రాష్ట్ర ప్రజలకు తెలియజేసేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు.

గతంలో ఉద్యోగాలు లేక ఎంతో మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులు ఉన్నాయని నేడు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా 16,437 టీచర్ పోస్టులు భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను నివారించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ మునిరత్నం,రాష్ట్ర కార్యదర్శి గోపినాథ్, మునిసిపాలిటీ అధ్యక్షులు రాజ్ కుమార్ తెలుగుదేశం పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు అన్సర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర ,మాజీ ఎంపీపీ వెంకటేష్ మహిళా నాయకురాలు తిరుమగళ్ అప్పు కౌన్సిలర్ వేలు జయమ్మ అధికారులు పాల్గొన్నారు

### ఇంటిగ్రెటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులపై

# సమీక్షించిన స్మార్ట్ సిటీ అధికారులు




తిరుపతి నగరంలో స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ లో భాగంగా ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల పురోగతిపై స్మార్ట్ సిటీ అధికారులు సమీక్షించారు. మంగళవారం స్మార్ట్ సిటీ అన్యువల్ జనరల్ బాడీ మీటింగ్ స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఆన్లైన్ ద్వారా స్మార్ట్ సిటీ చైర్మన్, కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, డైరెక్టర్లు జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, డాక్టర్ రమాశ్రీ, పాల్గొనగా నగరపాలక సంస్థ కార్యాలయం నుండి స్మార్ట్ సిటీ డైరెక్టర్ రామచంద్ర రెడ్డి, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, స్మార్ట్ సిటీ జి.ఎం. చంద్రమౌళి, ఎగ్జామినర్ అఫ్ అకౌంట్స్ రామచంద్ర రెడ్డి, మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, ఏఈకామ్ ప్రతినిధి బాలాజీ, స్మార్ట్ సిటీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంలో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు లో జరుగుతున్న జాప్యంపై చర్చించి, కారణాలు తెలుసుకున్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నగరంలో సిసి కెమెరా ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించగా త్వరలోనే పనులు కూడా ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే అన్యువల్ బడ్జెట్ పై చర్చించి తగు నిర్ణయాలు తీసుకున్నారు.

# 'టీటీడీలో సమాచార హక్కు చట్టాన్ని పునరుద్ధరించండి'

### కందారపు మురళి డిమాండ్



తిరుపతి,24 సెప్టెంబర్, మనం న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానం పరిపాలనలో మరింత పారదర్శకత పెంచడానికి సమాచార హక్కు చట్టం ను పునరుద్ధరించాలని టీటీడీ ఉద్యోగ కార్మిక సంఘాల గౌరవాధ్యక్షులు కందారపు మురళి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. టీటీడీలో పారదర్శకత కరువవుతున్న నేపథ్యంలో సమాచార హక్కు చట్టానికి ప్రాధాన్యత ఉందని ఆయన గుర్తు చేశారు.

గతంలో సమాచార హక్కు చట్టం ద్వారా అనేక అవకతవకలను వెలికి తీసిన విషయాలను గుర్తు చేశారు. అనంత పద్మనాభ స్వామి ఆలయంలో సమాచార హక్కు చట్టం ఒక అంశానికి వర్తించదని కోర్టు ఇచ్చిన ఆదేశాన్ని అనుసరించి అది టీటీడీకి కూడా వర్తిస్తుందని చట్టాన్ని అమలు చేయడం లేదని కందారపు మురళి ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో టీటీడీ ఛైర్మన్ ఏడాదిలో మూడున్నర లక్షల దర్శనాల లేఖలు ఇచ్చినట్టు మీడియాలో వెల్లడి అయిందని ఒక్క ఛైర్మన్ వ్యవహారంలోనే ఇంత పెద్ద ఎత్తున అధికార దుర్వినియోగం జరిగితే బోర్డు సభ్యులు, ఉన్నతాధికారులు, మీడియా, జ్యుడీషియరీ, రెవెన్యూ, పోలీసు తదితర విభాగాలతో పాటు బోర్డు సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ముఖ్యమంత్రి కార్యాలయం ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు ఎన్ని లేఖలు పంపుతున్నాయో అర్థం కావడం లేదని అన్నారు. రాష్ట్రాల పరిధిలోనే ఇలా ఉంటే కేంద్ర ప్రభుత్వం నుంచి, కేంద్ర స్థాయి సంస్థల నుంచి ఎన్ని రకాల వత్తిడిలు ఉంటాయో అంచనా వేయవచ్చని ఆయన ఆ ప్రకటనలో వివరించారు. తిరుమల కొండ జేఈవో కార్యాలయం నుంచి వీఐపీ లకు ఇచ్చే దర్శనాలను ఎప్పటికప్పుడు పారదర్శకంగా ప్రకటించాలని, ఇవన్నీ సమాచార హక్కు పరిధిలోకి వచ్చినప్పుడు మాత్రమే నియంత్రణ ఉంటుందని ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణం సమాచార హక్కు చట్టాన్ని టిటిడి కి వర్తింపజేయాలని, ప్రతిరోజు దర్శనాల వివరాలను వీఐపీల వివరాలను వెల్లడి చేయాలని కందారపు మురళి ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు. అప్పుడు మాత్రమే తప్పులను సరిదిద్దడానికి అవకాశం ఉంటుందని కందారపు మురళి సూచించారు.




## లడ్డును అపవిత్రం చేసిన వారికి బతికే అర్హత లేదు

### మహదేవ్ స్వామి ఆగ్రహం

ప్రముఖ ఆధ్యాత్మిక ఆలయం తిరుమల శ్రీవారి ప్రసాదం ను అపవిత్రం చేసిన వారికి జీవించే హక్కు లేదని.. తెలంగాణ , కామారెడ్డి జిల్లా మహదేవ్ ఆశ్రమ పీఠాధిపతి మహాదేవ స్వామి వెల్లడించారు. తిరుపతి ప్రెస్ క్లబ్లో మంగళవారం మీడియా ముందు శివకుమార్ , భాను స్వాములతో కలిసి మహాదేవ్ మాట్లాడుతూ.. టీటీడీ పరిస్థితి నేడు అల్లకల్లోలంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నెయ్యిని కొనుగోలు చేస్తే కదా కల్తీ జరుగుతున్నద న్నారు.. గోశాలల సంఖ్య పెంచుకుని తద్వారా స్వచ్ఛమైన ఆవుపాలతో టీటీడీనే నెయ్యిని తయారు చేయాలని కోరారు. నెయ్యి కొనుగోలులోనే ఇంత అవినీతి ఉంటే సాక్షాత్తు ఆ వెంకటేశ్వరుని ఆభరణాలు అసలు నిజమైనవి ఉన్నాయా అవి కూడా మార్చేశారా... అని అనుమానం వ్యక్తం చేశారు.

## లడ్డు వివాదం భక్తికి ముడిపడి ఉంది

### బిజెపి నేతల స్పష్టత



అతి పవిత్రమైన తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం లో జరుగుతున్న వివాదాలు రాజకీయం ముడిపడి లేదని.. ఇది శ్రీవారి భక్తుల ఆవేదన అని .. బిజెపి నేతలు భాను ప్రకాష్ రెడ్డి , పొన్నగంటి భాస్కర్, అజయ్ కుమార్ , మల్లకుపం శేఖర్ , డాక్టర్ శ్రీహరిరావు తదితరులు వెల్లడించారు. తిరుపతి ప్రెస్ క్లబ్లో మంగళవారం మీడియా ముందు వీరు మాట్లాడుతూ.. ఏడుకొండలకి .. ఏడు గుట్టలకి తేడా తెలియని వైసిపి 45 సార్లు అయ్యప్ప మాల వేస్తే వారిని సూపర్ స్వాములని.. అవగాహన రహితంతో మాట్లాడడం విడ్డూరమన్నారు.

పలుమార్లు మాల వేసే వారిని గురుస్వామి అని చెప్పాలని తెలియని .. మాజీ సీఎం జగన్ వారి ప్రధాన టీటీడీ పాలకమండలిలో పనిచేసిన సూపర్ స్వాములు , సూపర్ మాన్ , సూపర్ హీరోలని విమర్శించారు.

## నలగాంపల్లె గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం



బంగారుపాలెం సెప్టెంబర్ 24 మనం న్యూస్. నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపడుతూ చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలంలోని నలగంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో మండల అధ్యక్షులు ఎంపీ జయప్రకాష్. మంగళవారం గ్రామాల్లో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. నలగాంపల్లె గ్రామ సర్పంచ్ శ్రీమతి షీభా స్వామిదాసు గారి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో బంగారుళ్యం మండలం టిడిపి అధ్యక్షులు యన్.పి.జయప్రకాష్ పాల్గొని టిడిపి ప్రభుత్వం వచ్చి 100రోజులు అయిన సందర్భంగా ప్రభుత్వం చేసిన మంచిపనులు మెగా డిఎస్ సి.ద్వార నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిన , వృద్ధులు కు 4000/- వికలాంగులకు 6000/-పెన్షన్ పెంచి ఇవ్వడం,అన్నా క్యాంటిన్ లు ఏర్పాటు, వరదలు విపత్తుల లో ప్రజలను కాపాడిఆదుకోవడం ఇంకా టిడిపి ప్రభుత్వం చేపట్టిన మంచి పనులను గ్రామప్రజలు కు వివరించారు. మరియు రైతులుకు80శాతం సబ్సిడీ తో ఉలవలు ను పంపీణీ చేయడం జరిగింది.ఇదిమన మంచిప్రభుత్వం కరపత్రాలు ను.స్టిక్కర్లను ఇంటి ఇంటికి అతికించడం జరిగింది.ఈకార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, టిడిపి నాయకులు యన్.పి.దరణి, రాధాక్రిష్ణ,బుసా జనార్ధన్ గౌడ్,బుసా నాగరాజ గౌడ్.లగడపాటి క్రిష్టకుమారి, జి.సురేంద్రనాయుడు, విజయకుమార్,, గిరిబాబు రామస్వామి.మాదవరావు కోదండరాం శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడల " ఇది మంచి ప్రభుత్వం " కార్యక్రమాలు




పుంగనూరు సెప్టెంబర్ 24 మనం న్యూస్: రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం 100 రోజులు అయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని పుంగనూరు నందు వాడవాడల నిర్వహించారు మంగళవారం నానబాల వీధి చంగారెడ్డి వీధి తాజ్ నగర్ ఎంబిటి రోడ్డు నందు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు వంద రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు ముఖ్యంగా నిరుపేదల కడుపు నింపే అన్న క్యాంటీన్లు పెంచిన పింఛన్లు ఒకటవ తారీకు ఇళ్లకు చేర్చే విధానం వంటివి ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో సామాజికవేత్త సయ్యద్ సుహేల్ భాష తెలుగుదేశం పార్టీ నాయకులు అబ్బాస్ సీనా రఫీ అల్తాఫ్ నాయకులు కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు

## రాష్ట్ర ఆర్టీసీ వైస్ చైర్మన్‌గా పి ఎస్ ముని రత్నం



కుప్పం సెప్టెంబర్ 24 మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబునాయుడు గారి ఆదేశానుసారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏ పి ఎస్ ఆర్ టిసి వైస్ ఛైర్మన్ గా పి ఎస్ ముని రత్నం నియమితులైనారు ఆయనకు రాష్ట్ర, మరియు నియోజకవర్గ నాయకులు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

## నరసింహ ప్రసాద్ గారికి ఉత్తమ నాటక కళా సేవ అవార్డు



కుప్పం సెప్టెంబర్ 24 మనం న్యూస్: ద్రావిడ విశ్వవిద్యాలయ నందు బోధనేతర సిబ్బందిగా పనిచేస్తున్నటువంటి డాక్టర్ టి ఎస్ నరసింహ ప్రసాద్ గారికి నాటక రంగంలో అతని సేవలను గుర్తించి కర్ణాటక నాటక అకాడమీ, కర్ణాటక ప్రభుత్వం వారు ఉత్తమ కళా సేవ అవార్డును కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గారిచే ప్రధానం చేసారు. అవార్డు గ్రహీత టి ఎస్ నరసింహ ప్రసాద్ గారిని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సులర్ ఆచార్య ఎం. దొరస్వామి మరియు రిజిస్టార్ ఆచార్య వి కిరణ్ కుమార్ వైస్ ఛాన్సులర్ ఛాంబర్ నందు ఘనంగా సత్కరించారు.

## వినాయక స్వామివారి దేవస్థానంలో ప్రాయశ్చిత్త శాంతి హెూమం






కాణిపాకం సెప్టెంబర్ 24 మనం న్యూస్.శ్రీ స్వామివారి దేవస్థానం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఉత్తర్వులు మేరకు ఈరోజు ప్రధాన దేవాలయం నందు ఈరోజు ప్రాయశ్చిత్త శాంతి హెూమము శాస్త్రోతాంగా ప్రధాన ఆలయంలో ధ్వజస్తంభం దగ్గర నిర్వహించడం జరిగింది, పూజా కార్యక్రమాలు గణపతి పూజ, పుణ్యాహవాచనం, కలశస్థాపన, కలశపూజ, ప్రాయశ్చిత్త హెూమం, మహా పూర్ణాహుతి, సంప్రోక్షణ, వివిధ పూజలు వైభవంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ గారు, మరియు దేవస్థానం ఈ.వో పట్టెం గురు ప్రసాద్ గారు, మాజీ చైర్మన్ మణి నాయుడు, మాజీ సర్పంచ్ మధుసూదన్, మాజీ జెడ్పిటిసి లత, స్థానిక నాయకులు, అర్చకులు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

## బహ్మోత్సవాలు ప్రత్యేక ఉత్సవాల్లో చంద్రప్రభ వాహనం





శ్రీ స్వామివారి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రత్యేక ఉత్సవాల్లో భాగంగా ఈరోజు చంద్రప్రభ వాహనం సందర్భంగా స్థానిక శాసనసభ్యులు శ్రీ డాక్టర్ కలికిరి మురళీమోహన్ గారి చేతుల మీదుగా చంద్రప్రభ ఉభయదారులచే ఉచిత ప్రసాదం వితరణ, చంద్రప్రభ ఉభయదారుల ఆధ్వర్యంలో క్షీర కలశాలతో ఊరేగింపు నిర్వహించి ఆలయంలోని కళ్యాణ వేదిక నందు స్వామివారికి ప్రత్యేక అభిషేకము నిర్వహించడం జరిగింది, చంద్రప్రభ వాహనం సందర్భంగా ఈరోజు అగరంపల్లి కి చెందిన మాజీ దేవదాయ శాఖ ఏడిసి %+%. కేశువులు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది.

### స్వామివారి సన్నిధిలో పలువురు శాసనమండలి సభ్యులు



శ్రీ స్వామివారి దర్శించుకున్న పల్నాడు జిల్లా, గురజాలా శాసనసభ్యులు ఎరపతినేని శ్రీనివాస్ రావు గారు, స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసిన టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు తదితరులు ఉన్నారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జడ్పిటిసి సుకుమార్




(వెదురు కుప్పం: మనం న్యూస్ సెప్టెంబర్ 24) వెదురుకుప్పం మండలం మాంబేడు పంచాయతీ లో పొలం పిలుస్తోంది కార్యక్రమం లో రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న వెదురుకుప్పం మండలం జడ్పీటీసీ చలంపాళ్యం. సుకుమార్ ఈ కార్యక్రమం లో రైతులు స్థానిక నాయకులు ఎంపీటీసీ సభ్యులు జి. గుణశేఖర్, మాంబేడు మాజీ ఆర్. బి. కె చైర్మన్ పి. కేశవులు వెదురుకుప్పం మండలం వ్యవసాయధికారిని వనిత, హార్టికల్చర్ మరియు వెటర్నరీ సహకారసంగం అధికారులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ సి సి విద్యార్థులకు సి సర్టిఫికెట్ జారీ



కుప్పం సెప్టెంబర్ 24 మనం న్యూస్: ద్రావిడ విశ్వవిద్యాలయ ఎన్ సి సి కి సంబంధించిన 35 మంది విద్యార్థులకు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఎం దొరస్వామి సర్టిఫికెట్లును జారీ చేశారు. అదేవిధంగా 2024- 25 వ సంవత్సరానికి 60 మంది ఎన్ సి సి నూతన విద్యార్థిని విద్యార్థులను నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిజిస్టార్ వి . కిరణ్ కుమార్ 35 బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్, చిత్తూరు మరియు కేర్ టేకింగ్ ఆఫీసర్ శ్రీప్రియ పాల్గొన్నారు

## నూతన బస్ సర్వీస్ నుప్రారంభించిన కార్యక్రమం

### రాష్ట్ర ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ ముని రత్నం




కుప్పం సెప్టెంబర్ 24 మనం న్యూస్: కుప్పం మండలం చెక్కునత్తం సంబంధించి అడవి ములకలపల్లి, బాబునగర్ వరకు మంగళవారం నూతన ఆర్ టి సి బస్సు సర్వీస్ ని పూజలు చేసి ప్రారంభించిన కుప్పం నియోజకవర్గ ఇంచార్జి, రాష్ట్ర ఆర్ టి సి వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం , డాక్టర్ సురేష్ బాబు, డిపో మేనేజర్ పెంచులయ్య, మాజీ ఎంపీపీ సాంబ శివం, డాక్టర్ వెంకటేష్, రూరల్ సి ఐ మల్లేష్ యాదవ్, చెక్కునత్తం మణి, జేకే సంతోష్, వెళ్ళప్ప, మంజు, మునిరత్నం, తిమ్మప్ప, దేవేంద్ర, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

### దిగ్విజయంగా జరిగేలా

# అక్టోబర్ 4వ తేదీ నుంచి జరగనున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**రాష్ట్ర ప్రజలపై స్వామివారి కరుణా కటక్షాలు, ఆశీర్వాదాలు ఉండాలని కోరుకున్నా: దేవాదాయ శాఖామాత్యులు ఆనం రామ నారాయణరెడ్డి**

**నేటి మంగళవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న దేవాదాయ శాఖామాత్యులు ఆనం రామ నారాయణరెడ్డి**





తిరుమల, సెప్టెంబర్ 24: అక్టోబర్ 4వ తేదీ నుంచి జరగనున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలను దిగ్విజయంగా జరిగేలా, రాష్ట్ర ప్రజల పై తిరుమల శ్రీవారి కరుణా కటక్షాలు, ఆశీర్వాదాలు ఉండాలని దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు.

శ్రీవారి దర్శనానంతరం రంగనాయక మండపం నందు మంత్రికి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వచనం పలుకగా అదనపు ఈఓ ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు, స్వామి వారి చిత్ర పటాన్ని అందచేశారు.

శ్రీవారి దర్శనానంతరం ఆలయం వెలుపల మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. తిరుమల అతి పవిత్రమైన పుణ్యక్షేత్రమని హిందువులు నిత్యం ఆరాధించి స్వామివారి కరుణాకటాక్షాల కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి హిందూ సమాజమంతా కూడా ఆరాధిస్తోందని అటువంటి పుణ్యక్షేత్రంలో ఇవాళ ఆ దేవదేవుని దర్శించి జరగబోయేటటువంటి బ్రహ్మోత్సవాలని దిగ్విజయంగా జరిగేలా స్వామివారు ఆశీర్వదించాలని కోరుకున్నానని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాలతో స్వామివారికి సమర్పించుకోవడానికి అనుమతిని ప్రసాదించమని స్వామి వారిని వేడుకొని అక్టోబర్ 4వ తారీఖున ప్రారంభం అయ్యేటటువంటి శ్రీవారి బ్రహ్మోత్సవాలకి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు గారు స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించు సాంప్రదాయబద్ధమైన, ఆగమ శాస్త్ర ప్రకారం పవిత్రమైనటువంటి కార్యక్రమం లో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 4వ తారీఖు నుంచి 12వ తారీకు వరకు జరిగేటటువంటి బ్రహ్మోత్సవాలకు లక్షలాదిగా వచ్చేటటువంటి భక్తులకు అన్ని సౌకర్యాలతో పాటు దేవదేవుని యొక్క దర్శన భాగ్యం ఆయన ఆశీస్సులు అందరికీ కలిగే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరికి సుఖసంతోషాలని, సౌభాగ్యాలను ప్రతి కుటుంబంలో ఉండే విధంగా దీవించమని స్వామి వారిని ప్రార్థించుకొని ఈ యొక్క బ్రహ్మోత్సవాల కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా అధికారులతో సమీక్షించి జరుగుతున్న టువంటి ఏర్పాట్లని పర్యవేక్షించి ఇంకా ఏమైనా చేయాల్సి ఉన్నాయ అని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రిగా పరిశీలనకు రావడం జరిగిందని అలాగే స్వామివారి దర్శనం, అధికారులతో సమీక్ష పూర్తయిందని స్వామి వారి యొక్క ఆశీస్సులు సంపూర్ణంగా హైందవ సమాజం మీద ఉండేలా ప్రగాఢమైన విశ్వాసంతో దేవదేవుని ఇవాళ దర్శించుకోవడం జరిగిందని తెలిపారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గారు మంత్రివర్గ సభ్యులు అధికారులతో సమీక్ష చేసిన తర్వాత ఈ తిరుమల ఆలయం యొక్క ఎగ్జిక్యూటివ్ అధికారి అయిన శ్యామల రావు, అలాగే అదనపు ఎగ్జిక్యూటివ్ అధికారి వెంకయ్య చౌదరి మరియు ఇతర అధికారులతో మాట్లాడి ఉన్నటువంటి నివేదికలను ఆధారం చేసుకుని ముఖ్యమంత్రి గారు ఇప్పటికే సిట్ ను తిరుమల లడ్డు అంశంపై వేయడం జరిగిందని తెలిపారు. ఎక్కడ ఏం జరిగిందన్న విషయం సిట్ ఇచ్చిన నివేదికలో బయటపడుతుందని తెలిపారు. రాబోవు బ్రహ్మోత్సవాలపై దృష్టి పెట్టి, పవిత్రమైనటువంటి ఆలోచనతో ఆగమ పండితుల యొక్క నివేదికలతో, వారి సూచనల తోటి తిరిగి శాంతిని చేకూర్చే హెూమాలను నిర్వహించి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేస్తున్నామని తెలిపారు. స్వామి వారి యొక్క అన్న ప్రసాదం దగ్గర నుంచి లడ్డు ప్రసాదాలు ఇతర ప్రసాదాలు నైవేద్యంగా ఇచ్చేటటువంటి అన్ని ప్రసాదాలు కూడా స్వచ్ఛత తో ఉండాలని ఏ ఒక్కటి తేడా జరిగినా ఉపేక్షించేది లేదని గౌ. ముఖ్యమంత్రి వర్యులు తెలిపారన్నారు. అదేవిధంగా అధికార యంత్రాంగం ఆ దిశలో పనిచేయాలని సూచించారు ఎలాంటి అపవిత్ర కార్యక్రమం తిరుమలలో జరగనివ్వమని ఒకవేళ జరిగితే ఉపేక్షించేది లేదని అన్నారు.

### రుయా ఆసుపత్రి ప్రాంగణంలో

# పొగాకు వాడుక నిర్మూలన కేంద్రం ప్రారంభోత్సవం





తిరుపతి,24సెప్టెంబర్,మనం న్యూస్: రుయా ఆసుపత్రి ప్రాంగణంలో పొగాకు వాడుక నిర్మూలన కేంద్రాన్ని ప్రారంభించిన ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ పి ఏ చంద్రశేఖరన్, రుయా ఆసుపత్రి ఇంచార్జ్ సూపరిటెండెంట్ డాక్టర్ జె రాధ.భారత ప్రభుత్వం, మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు నేషనల్ టొబాకో కంట్రోల్ ప్రోగ్రాం , జాతీయ పొగాకు నియతరణ కార్యక్రమం క్రింద పొగాకు వాడుక నిర్మూల కేంద్రాన్ని రుయా ఆసుపత్రి ఆవరణంలో ప్రతిరోజు 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రత్యేక వైద్య, సిబ్బంది, అందుబాటులో ఉంటారని పొగాకు నిర్మూలన కేంద్రం ఇంచార్జ్ డాక్టర్ హెచ్. హేమచంద్ర, సామాజిక వైద్య విభాగం, తెలిపారు. జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం కింద ఈరోజు న్యూఢిల్లీ లేడీ హార్డింగ్ మెడికల్ కాలేజ్ ఆడిటోరియం నుండి ఈ పొగాకు నియంత్రణ కేంద్రాన్ని వర్చువల్ గా ప్రారంభించిన ప్రతాప్ రావుగణపతి రావు జాదవ్ యూనియన్ మినిస్టర్ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, మినిస్టర్ ఇండిపెండెంట్ ఛార్జ్ భారత ప్రభుత్వం. ఈయన మాట్లాడుతూ యువత పొగాకు చాలా దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలు, వ్యసనాల బారిన పడకుండా, ఆరోగ్యంగా ఉండాలని, టొబాకో ఫ్రీ యూత్ 2.0 అవగాహన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

రోగులు, పురప్రజలు పొగాకు వాడుక నియంత్రణ గురించి సందేహాలు, సలహాలు తీసుకొనుట కొరకు ఈ కేంద్రం అందుబాటులో ఉంటుంది.

ఇక్కడ ఉచితముగా వైద్యము, నికోటిన్ గమ్స్, నికోటిన్ ప్యాచెస్, పొగాకు అలవాట్లు నియంత్రించడానికి, మందులు కూడా ఇవ్వబడును. ఈ కార్యక్రమంలో ఎస్వీ వైద్య కళాశాల రుయా ఆసుపత్రి వైద్యులు, ఎస్ వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ సునీత, మానసిక విభాగాధిపతి డాక్టర్ మల్లికార్జునరావు, మానసిక వైద్య నిపుణులు, రుయా ఆసుపత్రి ఏ ఆర్ ఎం ఓ డాక్టర్ హరికృష్ణ, పొగాకు నియంత్రణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పద్మావతి, మానసిక వైద్య, కౌన్సిలర్లు అలేఖ్య, సామాజిక కార్యకర్త అరుణ, మురళి, ఎస్ వి వైద్య కళాశాల పిఆర్ఓ. వీర కిరణ్ పాల్గొన్నారు.

# శ్రీవారి భక్తులకు చక్కటి ఏర్పాట్లు చేయండి

**రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**



తిరుమల,24సెప్టెంబర్,మనం న్యూస్: తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు చక్కటి ఏర్పాటు చేయాలని టీటీడీ అధికారులను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశించారు.

తిరుమలలో దేవాదాయ శాఖ మంత్రి బస చేసిన అతిథి గృహంలో ఆయన శ్రీవారి బ్రహ్మోత్సవాలపై టిటిడి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ, శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఈవో జె. శ్యామల రావు బ్రహ్మోత్సవాల్లో ఏర్పాట్ల గురించి మంత్రివర్యులకు వివరించారు.

ఇందులో భద్రత విషయంలో తిరుమలలో చేపట్టిన భద్రత ఏర్పాట్లు, ముఖ్యంగా గరుడ సేవకు ఆదనపు సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. భక్తులకు ఉదయం 8 నుండి రాత్రి 11 గంటల వరకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు అందిస్తామని తెలిపారు. ఇంజనీరింగ్, వసతి, కళ్యాణ కట్ట, వైద్య, ఆరోగ్య, రవాణా, హిందూ ధర్మ ప్రచార పరిషత్ తదితర విభాగాలు చేపట్టిన కార్యక్రమాలను మంత్రివర్యులకు వివరించారు.

అదేవిధంగా గరుడ సేవనాడు చేపట్టబోయే ఏర్పాట్లను కూడా వివరించారు. అనంతరం మంత్రి వర్యులకు ఈవో బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సమావేశ అనంతరం మంత్రివర్యులు శ్రీవారిని దర్శించుకున్నారు.

ఈ సమావేశంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, సివి అండ్ ఎస్ఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# సైద్ధాంతిక వ్యవస్థను నాశనం చేయడం ఎవరి తరం కాదు

**అమిత్ షా వ్యాఖ్యలు ఆక్షేపణీయం**

**శ్రీలంక విజయం వామపక్షాలకు శుభపరిణామం**

**సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ**




"దేశంలో వామపక్ష శక్తులను అంతమొందిస్తామని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఆయన వ్యాఖ్యలు ఆక్షేపణీయం. వ్యక్తులను తుదముట్టించ వచ్చునేమో కానీ... రాజకీయ సైద్ధాంతిక వ్యవస్థను నాశనం చేయడం ఎవరి తరం కాదు. అమిత్ షా కత్తితో సావాసం చేస్తున్నాడు. ఆయన దానికే బలైపోవడం ఖాయం. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మార్క్సిస్టు, లెనినిస్టు సిద్ధాంతం ఎన్నో ఆటు పోట్లుకు గురై నిలదొక్కుకుంటోంది. శ్రీలంక ఎన్నికల్లో ఎర్ర జెండా రెపరెప లాడటం ఇందుకు నిదర్శనం. ఈ విజయం వామపక్ష పార్టీలకు శుభ పరిణామం." అని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ అన్నారు. తిరుపతి నగరం బైరాగపట్టెడలో గల గంధమనేని శివయ్య భవన్ లో మంగళవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. అమిత్ షా అధికార మదంతో మాట్లాడుతున్నారని... ఆయుధాలతో వ్యక్తులను హతమార్చవచ్చునేమో కానీ... సైద్ధాంతిక వ్యవస్థను ధ్వంసం చేయడం ఆయన అబ్బతరం కూడా కాదంటూ నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. సైద్ధాంతిక వ్యవస్థను ధ్వంసం చేయడానికి అమిత్ షా ప్రయత్నిస్తే అందులోనే ఆయన హతమైపోతాడని నారాయణ హెచ్చరించారు. వ్యవస్థలోని లోపాలను ఎత్తి చూపినపుడు వాటిని పరిశీలించి పరిష్కరించాలే తప్ప... ఇలా కక్ష సాధింపు ధోరణులకు పాల్పడటం మంచిది కాదని ఆయన హితవు పలికారు. లోపాలను ఎత్తి చూపినందుకు వామపక్ష తీవ్రవాద ముద్ర వేసి అంతమొందిస్తామని చెప్పడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం అయిన భారతదేశంలో బీజేపీ శక్తులు మతోన్మాదం రెచ్చగొట్టి లబ్ది పొందడానికి ప్రయత్నిస్తున్నాయన్నారు. ఇండియాలో లౌకిక వాదం ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే ఎవరికి వారే ధ్వంసమై పోతారని ఆయన హెచ్చరించారు. ఇక మోదీ వంద రోజుల పాలనలో ఏం చేశారో చెప్పాలని ఆయన నిలదీశారు. సార్వత్రిక ఎన్నికల్లో తమకు 400 సీట్లు వస్తాయని చెప్పిన మోదీకి ఎదురు దెబ్బ తగిలిందన్నారు. శ్రీరాముని పేరుతో ఓట్లు సంపాదించాలనుకుని అయోధ్యలోనే బీజేపీ ఓటమి చెందిందన్నారు. మోదీ చేసిన పాపాలకు రాముడు కాపాడలేక పోయాడన్నారు. నరేంద్రమోదీ నైతికంగా ఓడి పోయారని... సాంకేతికంగా మాత్రమే ఆయన గెలిచారన్నారు. నైతికంగా ఓడి పోయిన నరేంద్రమోదీకి అక్షయ పాత్రలా చంద్రబాబునాయుడు, నితీష్ కుమార్ అండగా నిలబడ్డారని నారాయణ చెప్పారు. మోదీ పట్ల ఆర్ ఎస్ ఎస్ నేతలు కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నారని... ఆయనకు వ్యతిరేకంగా వారు పావులు కదుపుతున్నారని నారాయణ చెప్పారు. మోదీని మార్చాల్సిందేనని ఆర్ఎస్ఎస్ నేతలు పట్టుబడుతున్నారన్నారు. ఆర్ ఎస్ ఎస్, బీజేపీ నేతల అసంతృప్తిని చల్లార్చడానికి చంద్రబాబునాయుడు ప్రయత్నించి మళ్లీ మిన్నకుండి పోయారన్నారు. ప్రస్తుత పరిస్థితిని బట్టి చూస్తే దేశ వ్యాప్తంగా రాజకీయ మార్పు జరిగే అవకాశం ఉందన్నారు. మోదీ పాలనలో అవినీతి విపరీతంగా పెరిగి పోయిందన్నారు. అవినీతికి మారుపేరైన అదానీ పేరు ప్రపంచ వ్యాప్తందా మారు మోగుతోందన్నారు. సెబీ ఛైర్మన్ సైతం అదానీ అవినీతిని ప్రస్తావించారన్నారు. అదానీ ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేస్తున్నారని నారాయణ ఆరోపించారు. ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేస్తున్న అదానీకి అండగా మోదీ నిలబడటం బాధాకరమన్నారు. అందుకే మోదీకి గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధమవుతున్నారన్నారు. అదానీ కోసం విద్యుత్ వ్యవస్థను నాశనం చేస్తున్నారని నారాయణ ఆరోపించారు. మోదీ ప్రభుత్వం కార్మిక చట్టాలను పూర్తిగా మార్చేస్తోందని... దీని వలన శ్రామిక వర్గం అనేక ఇబ్బందులకు గురి కావాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పశ్చిమబెంగాల్ లో వైద్య విద్యార్థిని హత్యాచారం కేసులో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తప్పు చేసిందని నారాయణ అభిప్రాయపడ్డారు. అక్కడ తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందునే బీజేపీ వారు ఆందోళనలు చేస్తున్నారని... అదే మహారాష్ట్రలో ఇలాంటి ఘటనలు జరిగితే బీజేపీ వారు ఎందుకు ఆందోళనలు చేయలేదని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి ఘటనలే బీహార్, ఉత్తరప్రదేశ్ లో జరిగినా బీజేపీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ ఘటనలు వ్యతిరేకించే వారిని రాజకీయం చేస్తున్నారంటూ ఎదురు దాడులకు దిగుతున్నారన్నారు. ఒకే దేశం... ఒకే ఎన్నికలు పేరుతో మోదీ ప్రభుత్వం జమిలి ఎన్నికలకు ప్రయత్నించడం మంచిది కాదని నారాయణ అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యంలోఇది సాధ్యం కాదన్నారు. రాష్ట్రాలకు హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మన దేశంలో జమిలి ఎన్నికలు సాధ్యం కాదని నారాయణ అభిప్రాయపడ్డారు. ఇక నగరి వద్ద తాను చేసిన ఉద్యమం జాతీయ స్థాయిది అన్నారు. జాతీయ రహదారి వద్దని స్థానిక రైతులు వ్యతిరేకించినా... తానే అపుడు వారిని ఒప్పించానన్నారు. ఇపుడు దారి లేక పోతే రైతులు తమ పొలాల్లోకి ఎలా వెళ్లాలని నారాయణ ప్రశ్నించారు. ఈ సమస్యపై పాలకులు స్పందించక పోవడంతో రైతుల కోసమే తాను అక్కడ జాతీయ రహదారిపై నిరసన చేశానని ఆయన తెలిపారు. తిరుమల ప్రపంచ వ్యాప్తంగా ఖ్యాతి గాంచిందని... అలాంటి క్షేత్ర పవిత్రతను దెబ్బ తీయడం మంచిది కాదన్నారు. జగన్ అమలు చేసిన రివర్స్ టెండర్ విధానంతో ఈ లోపం జరిగిందని నారాయణ అభిప్రాయపడ్డారు. కల్తీ లడ్డు కారణంగా కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని... దీనిపై విచారణ జరిపించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని నారాయణ డిమాండు చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో పర్యటించిన మంత్రి నిమ్మల రామానాయుడు హంద్రీనీవా కి నీళ్లు ఎందుకు వదల లేదో సమాధానం చెప్పాలన్నారు. గతంలో 14 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు హంద్రీనీవా ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదని.. నేటికీ శ్రీశైలం నుండి పోతిరెడ్డిపాడు ద్వారా ఎందుకు నీరు వదలడం లేదని ప్రశ్నించారు. వంద రోజులు పరిపాలన మంచిగా ఉందని చెప్పుకుంటున్న బాబు సూపర్ సిక్స్ పథకాలను ఎందుకు అమలు చేయడం లేదని ఎద్దేవా చేశారు. చాలా నియోజకవర్గాలలో సూడో ఎమ్మెల్యే లు ఆధిపత్యం ప్రదర్శిస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి వారు స్కీం వర్కర్ లను తొలగించాలని అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని, దీనిపై పోరాటం సాగిస్తామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ తిరుపతి జిల్లా కార్యదర్శి పి.మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, రాధాకృష్ణ, నగర కార్యదర్శి విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ ప్రభుత్వం వందరోజుల పాలన సూపర్

**రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత మెరుగ్గా పాలన అందిస్తాం**

**తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి**



మదనపల్లి , సెప్టెంబర్ 24,మనం న్యూస్: ఎన్డీఏ ప్రభుత్వం అధికారం చేపట్టి వంద రోజులు పూర్తి చేసుకోవడం పై టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు .. వందరోజుల పాలన సూపర్ గా ఉందంటూ కితాబు ఇచ్చారు. రాబోయే రోజుల్లో మరింత మెరుగ్గా ప్రజలకు పాలన అందిస్తామని తంబాలపల్లి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి అన్నారు. కురబలకోట మండలంలోని మట్లివారి పల్లి గ్రామం నందు తంబళ్లపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు తంబళ్లపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సూచనలతో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎన్డీఏ ప్రభుత్వం 100 రోజులలో చేసిన కార్యక్రమాల గురించి ఇంటింటికీ వెళ్లి వివరించడం జరిగింది. రానున్న కాలంలో మిగిలిన అన్ని పథకాలను అమలు చేస్తారని తంబలపల్లి తెలుగు యువత నియోజవర్గ అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముని రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, సిద్ధారెడ్డి, పి శ్రీనివాసులు, శేఖర్ రెడ్డి, డీపీ శ్రీనివాసరెడ్డి,అశోక్ కుమార్, బాబు, గుణశేఖర్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, ఉప్పు అనిల్ కుమార్, ప్రసాద్, దయ్యాల శ్రీనివాసులు, కూటమి నాయకులు సచివాలయ సిబ్బంది, కార్యకర్తలు, మట్లివారి పల్లి గ్రామ పంచాయితీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**ప్రపంచ పర్యాటక దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లాలోని ఔత్సాహికులు పాల్గొని**

# ఉత్తమ వీడియోలు/ రీల్స్ చేసి పంపు గడువు 30 వరకు పెంపు

**జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**

**3 నిమిషాలు నిడివి గల వీడియో, 3నిమిషాల నిడివి గల రీల్ లు నాణ్యతతో కూడినవి పంపాలి: జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**

తిరుపతిటౌన్, సెప్టెంబర్ 23: ఈ నెల సెప్టెంబర్ 27న జరగనున్న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్యాటక వారోత్సవాల నేపథ్యంలో జిల్లాలోని ఔత్సాహికులు పాల్గొని ఉత్తమ వీడియోలు/ రీల్స్ తయారు చేయాలని వాటికి బహుమతులు ఉంటాయని, వాటిని పంపాల్సిన తేదీని ఈ నెల సెప్టెంబర్ 30 వరకు పొడిగించడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.

సెప్టెంబర్ 27న జరగనున్న ప్రపంచ పర్యాటక దినోత్సవ నేపథ్యంలో వారోత్సవాలు పురస్కరించుకొని తిరపతి జిల్లాలోని ప్రముఖ పర్యాటక కేంద్రాల సమాచారాన్ని పర్యాటకులకు తెలియజేసి పర్యాటకులను ఆకట్టుకుని పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఉత్తమమైన వీడియోలు/ రీల్స్ పోటీలను నిర్వహించనున్నామని తెలిపారు. ఇందులో భాగంగా పోటీలను రెండు విభాగాలుగా కేటగిరీ 1, కేటగిరి 2 గా విభజించడం జరిగిందని తెలిపారు. కేటగిరి 1 లో భాగంగా ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాలైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం (తిరుమల),శ్రీ గోవిందరాజస్వామి ఆలయం(తిరుపతి), శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం ( తిరుచానూరు), శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం (అప్పలాయగుంట), శ్రీ పరశురామేశ్వర స్వామి ఆలయం ( గుడిమల్లం), శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయం ( శ్రీ కాళహస్తి), శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం (నారాయణవనం), శ్రీ వేదనారాయణ స్వామి ఆలయం ( నాగలాపురం), శ్రీ పల్లికొండేశ్వర స్వామి ఆలయం ( సురుటుపల్లి), వాటిపై 3 నిమిషాలు నిడివి గల వీడియో, 3నిమిషాల నిడివి గల రీల్ సమర్పించవలసి ఉంటుందని తెలిపారు. కేటగిరి 1 లో అత్యుత్తమ వీడియో లేదా రీల్స్ సమర్పించిన వారికి మొదటి బహుమతిగా రూ. 1,00,000/-, రెండవ బహుమతి గా రూ. 50,000/-, మూడవ బహుమతి గా రూ. 25,000/- అందివ్వడం జరుగుతుందని తెలిపారు.



కేటగిరి 2 లో భాగంగా తిరుపతి జిల్లాలోని ప్రముఖ విశ్రాంత మరియు ఆకర్షిత పర్యాటక ప్రదేశాలైన ఎస్ వి జూలాజికల్ పార్క్ (తిరుపతి), కళ్యాణి డ్యాం, చంద్రగిరి కోట, తలకోన జలపాతం, తలకోన, మామండూరు ఎకో టూరిజం, కైలాసనాథ కోన జలపాతం, శ్రీ సిటీ (సత్యవేడు), తూపిలిపాలెం బీచ్ (వాకాడు), ఇరకం ఐలాండ్, పులికాట్ లేక్, నేలపట్టు పక్షుల అభయారణ్యం వాటి పై వాటిపై 3నిమిషాల నిడివి గల వీడియో, 3 నిమిషాల నిడివి గల రీల్ సమర్పించవలసి ఉంటుందని తెలిపారు. కేటగిరి 2 లో అత్యుత్తమ వీడియో లేదా రీల్స్ సమర్పించిన వారికి మొదటి బహుమతిగా రూ. 1,00,000/-, రెండవ బహుమతి గా రూ. 50,000/-, మూడవ బహుమతి గా రూ. 25,000/- అందివ్వడం జరుగుతుందని తెలిపారు.

పోటీలో తీసిన రీల్స్ మరియు వీ డి యో లను ‘%వస్జూఘ్మిజూ్సఎ.ఱఅ%’ లేదా % ఎ శీ శ్రీ శ్రీ వ ష్ శీ తీ - ఱతీబజూఛ్ఱఏఖజూ.స్త్రశీజ.ఱఅ% ఈమెయిల్ ద్వారా పంపాలని తెలిపారు.

పోటీలో పాల్గొను అభ్యర్థులు వారు తీసిన వీడియోలు , రీల్స్ ను 30.09.2024 వ తేది లోపు పై తెలిపిన ఈ మెయిల్ లకు పంపగలరని తెలిపారు.

ఇతర వివరములకు %ఱతీబజూఛ్ఱ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ ను సంప్రదించగలరని, ప్రాంతీయ పర్యాటక కార్యాలయం తిరుపతి జిల్లా పర్యాటక అధికారి వారి నం : 6309942027,

ఇతర నెంబర్లు 9848823086,9705933311 ను సంప్రదించగలరని తెలిపారు

# అంతరాష్ట్ర దొంగ అరెస్టు



**130 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్న పోలీసులు**

(చిత్తూరు,సెప్టెంబర్24,మనం న్యూస్):-చిత్తూర్ పట్టణం లో దొంగతనానికి పాల్పడిన తమిళనాడు రాష్ట్రానికి చెందిన అంతరాష్ట్ర దొంగ అరెస్టుచేసిన పట్టణ పోలీసులు అతని వద్ద నుండి దొంగిలించబడిన సుమారు రూ. 8,00,000/- విలువ కలిగిన 130 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం.

ఇటీవల చిత్తూరు పట్టణంలో, చిత్తూరు 1 టౌన్ మరియు చిత్తూర్ 2 టౌన్ పరిదిలో గల 05 వేరు వేరు ప్రదేశాలలో తాళం వేసివున్న ఇంటి తలుపులు పగలగొట్టి బంగారు నగలు దొంగలించిన సంఘటనలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు సదరు దొంగతనం కేసులను చిత్తూర్ జిల్లా ఎస్.పి. వి.ఎన్. మనికంఠ చందోలు ఐ. పి. ఎస్. పర్యవేక్షణలో, చిత్తూర్ డి. ఎస్. పి. సాయి నాద్ అధ్వర్యంలో, చిత్తూరు 1 టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం. జయరామయ్య మరియు చిత్తూరు 2 టౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి. నెట్టికంటయ్య మరియు చిత్తూరు 1 టౌన్ మరియు 2 టౌన్ స్టేషన్ సిబ్బందితో బృందాలుగా ఏర్పడి ఆంధ్ర ప్రదేశ్ మరియు తమిళ్ నాడు రాష్ట్రాల ప్రాంతాలలో ముమ్మర దర్యాప్తు చేసి తమిళనాడు, గుడియాత్తంకు చెందిన మహమ్మద్ బిలాల్ అను వ్యక్తిని ఈ రోజు మంగళవారం కాట్పాడి వద్ద అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి దొంగలించబడిన సుమారు రూ. 8,00,000/- విలువ కలిగిన 130 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని పట్టణ డి.ఎస్.పి సాయినాథ్ తెలిపారు.దర్యాప్తులో సదరు దొంగ తాళం వేసివున్న ఇళ్ళను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్నట్టు తెలిసినది. చిత్తూరు 1 టౌన్ పరిదిలో 03 కేసులు మరియు చిత్తూర్ 2 టౌన్ పరిదిలో 02 కేసుల నందు బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు.

**అరెస్టు కాబడిన అంతరాష్ట్ర దొంగ వివరాలు**

పై దర్యాప్తులో పాల్గొన్న ఆఫీసర్స్ మరియు %×ణ% పార్టీ సిబ్బందిని చిత్తూర్ జిల్లా ఎస్.పి. వి.ఎన్. మనికంఠ చందోలు, %ఖాూ% మరియు చిత్తూర్ డి. ఎస్. పి. సాయి నాద్ గారు ప్రత్యకం గా అభినందించారు.

# ప్రకృతి సేద్యంతోనే జీవ వైవిధ్య మనుగడలూ: ఏ వో ధనలక్ష్మి

**పొలం పిలుస్తోందితో జడలు విప్పిన సంక్షేమ పంట సిరులు**

**14 రకాల ప్రభుత్వ శాఖల సేవలతో పునీతులైన రైతన్నలు**

**ప్రభుత్వసేవలతో రైతులకు చిగురించిన ఆశలు**




చిన్నగొట్టిగల్లు సెప్టెంబర్ 24మనం న్యూస్ : జీవ వైవిధ్యానికి ఆధారమైన భూ సంరక్షణ ప్రకృతి సేద్యంతోనే సాధ్యమవుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారిణి ధనలక్ష్మి అన్నారు.మంగళవారం దేవరకొండ, చిట్టెచెర్ల పంచాయతీ రైతుల పంటపొలాలల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ. వో ధనలక్ష్మి మాట్లాడుతూ వరి సాగులో తక్కువ పెట్టుబడులతో ఎక్కువ దిగుబడులు సాధించే లక్ష్యంగా ప్రభుత్వం “పొలం పిలుస్తోంది” కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.ఈ కార్యక్రమం లో భాగంగా వారంలో ప్రతి మంగళ, బుధవారాల్లో రోజుకు రెండు గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించేలా కార్యాచరణ చేస్తున్నట్లు తెలిపారు.మండల ఉద్యాన శాఖ అధికారిణి శివకుమారి మాట్లాడుతూ ఉద్యాన పంటల పై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ప్రభుత్వం అందించే సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖలైన మత్స్య, ఉద్యాన, పట్టు, పరిశ్రమ,సేంద్రియ, మార్కెటింగ్ శాఖల అధికారులు పొలంబాట పట్టే దిశగా ప్రభుత్వం సంకల్పించిందన్నారు .రైతులు ఆధునిక పంటలపై దృష్టి సారించేలా చర్యలు చేపట్టడంతో పాటుగా సంబంధిత వ్యవసాయ శాస్త్రవేత్తలు అన్నదాతలను కలిసి, వ్యవసాయ సాగు కష్టాలు తెలుసుకుని నూతన దిగుబడులపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు . ఖరీఫ్, రబీ సాగుల్లో నాలుగు నెలల వంతున “పొలం పిలుస్తోంది” నిర్వహించేలా అధికారులు ప్రణాళిక రూపొందించామన్నారు .పంట దిగుబడి తగ్గడానికి కారణాలు తెలుసు కోవడం, సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించి భూసారం పెంచేలా సూచనలు చేయడం, భూసార కార్డుల పంపిణీ, తుంపర, బిందు సేద్యం పథకం దిశగా ప్రోత్స హించడం పై రైతులకు అవగాహన కల్పించనున్నారు . కౌలు రైతులకు గుర్తింపు కార్డుల జారీ, రైతు మిత్ర సంఘాల ఏర్పాటు, వ్యవసాయ సంఘాల ద్వారా రుణాలు మంజూరు, ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించడం, రసాయన ఎరువుల వినియోగం తగ్గించేలా రైతులకు అవగాహన కల్పించారు.వ్యవసాయ రంగానికి అనుబంధంగా ఉన్న 14 శాఖల సేవలు వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.పొలం పిలుస్తోంది కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమం నాయకులు సర్పంచ్ లు నాగ చెంగమ నాయుడు, విజయ్,నాయకులు కృష్ణమూర్తి, మహేంద్ర రాయల్, తదితరులు పాల్గొన్నారు.

# ఇది పనిచేసే మంచి ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

చూస్తామన్నారు. ఈ విషయంలో ఒకవేళ అధికారులు తమ కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించకపోతే ఉపేక్షించబోమన్నారు.

జిల్లాల విభజన నేపథ్యంలో చిత్తూరు జిల్లా అన్యాయానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పాపం గత వైసిపి ప్రభుత్వానిదేనని ఆయన వ్యాఖ్యానించారు. వైకాపా పాలకులు చేసిన తప్పిదాల వల్ల పరిశ్రమలు, విద్యా కేంద్రాలు తిరుపతికే పరిమితమయ్యాయని చెప్పారు. ఈ అంశాలపై తాను అధ్యయనం చేసి చిత్తూరు జిల్లాకు కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నానన్నారు. దీనికి సంబంధించి ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కేంద్ర ప్రభుత్వానికి విన్నవించినట్లు తెలిపారు. అంతేకాకుండా అన్నదాతలను ఆదుకోవడం కోసం మద్దతు ధరను కల్పించేందుకు ఇప్పటికే తన వంతు కృషి చేశానన్నారు. మామిడి పంటకు చిత్తూరు పార్లమెంటు కేంద్ర బిందువు అని చెప్పిన చిత్తూరు ఎంపి.., మామిడి బోర్డును చిత్తూరు జిల్లాలో ఏర్పాటు చేసేందుకు కేంద్రమంత్రికి వినత పత్రం సమర్పించినట్లు వివరించారు. అదే సమయంలో చంద్రగిరి నియోజకవర్గం పాకాల రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో కొత్త రైల్వే డిపోను ఏర్పాటు చేసేందుకు కేంద్ర రైల్వే శాఖ నుంచి ఆమోదం పొందినట్లు పేర్కొన్నారు. అలాగే చిత్తూరు పార్లమెంటులో నిరుద్యోగ సమస్యను రూపుమాపేందుకు ఈనెల 26న చిత్తూరు జిల్లా కేంద్రంగా డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో ఎం ఎస్ ఎం ఈల పై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీన్ని జిల్లాలోని యువత సద్వినియోగం చేసుకొని తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద రావు సూచించారు.

ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడుతున్న ఇది మంచి ప్రభుత్వమేనని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. ప్రజలు కూడా ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.

పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనుసరించిన విధానాలు ప్రజల పాలిట శాపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవస్థలన్నీ భ్రష్టుపట్టాయన్నాయన్నారు.వీటన్నింటిని ప్రస్తుత ఏపి సీఎం నారా చంద్రబాబు నాయుడు గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. వరదలు విజయవాడను అతలాకుతలం చేస్తే ముప్పు నుంచి ప్రజలను రక్షించడానికి చంద్రబాబు చేసిన కృషి స్ఫూర్తిదాయకమన్నారు. అదే



సమయంలో ఎన్నికల సందర్భంగా ఎన్డిఏ కూటమి ప్రజలకిచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తోందని చెప్పారు. ఈ వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసి మంచి పనులను వివరిస్తూనే..ఇక ఏమేరకు ప్రజలకు మంచి చేయగలమో .., ప్రజల సూచనలు, సలహాలు స్వీకరించేందు తామే ఈ కార్యక్రమం ద్వారా ప్రజల ముందుకు వచ్చామన్నారు. ప్రజా సంక్షేమాన్ని కాంక్షించే ఇది మంచి ప్రభుత్వం అన్నారు.



## సందడిగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

రామచంద్రాపురం: రామచంద్రా పురం మండలంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం సందడిగా జరుగుచున్నది. మంగళవారం మండలంలోని గంగిరెడ్డిపల్లి పంచాయతీ పద్మవల్లిపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు కలసి మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గంటాల జీవరత్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవరత్నం ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను అతికించి ఈ ప్రభుత్వం 100 రోజుల్లో చేసిన అభివృద్ధి పనుల గురించి వారికి వివరించారు. అనంతరం జీవరత్నం మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వంద రోజుల్లో అవ్వా, తాతలకు నెలకు రూ.4 వేలు పింఛన్, దివ్యాంగులకు నెలకు రూ.6 వేలు అందిస్తున్నామన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేసి ప్రజల ఆస్తుల భద్రత కల్పించామని పేర్కొన్నారు. నిరుద్యోగుల కోసం మెగా డీఎస్సీ ప్రకటన, అనేక మంది పేదల ఆకలి తీర్చుతున్న అన్న క్యాంటీన్ ఏర్పాటు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పెద్దకురప్పల్లి పంచాయతీలో పొలం పిలుస్తోంది కార్యక్రమం




రామసముద్రం,సెప్టెంబర్ 24 మనం న్యూస్: పెద్దకురప్పల్లి రైతు భరోసా కేంద్రంలో సర్పంచ్ రెడ్డప్ప ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. పశు సంరక్షణ శాఖ డిప్యూటీ డైరెక్టర్ మాట్లాడుతూ పశువులు గొర్రెలు మేకలు వ్యాధి బారినపడకుండా సకాలంలో టీకాలు వేయించాలని దానివల్ల రకరకాల వ్యాధుల నుంచి పశువులను కాపాడుకోవచ్చునని తెలిపారు. అధిక పాల దిగుబడి కి మెలకువలు తెలిపారు. కట్టర్లు కావలసినవారు సంబంధిత అధికారులను సంప్రదించవలసిందిగా ఆయన తెలిపారు. అనంతరం రామసముద్రం వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు 80% రాయితీతో బీడు భూములలో సాగు చేసుకోవడానికి ఉలవలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అలాగే మన మండలానికి 391 క్వింటాలు ఉలవలు కేటాయించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొనడం జరిగింది.

## వ్యక్తి కనబడలేదని రామసముద్రం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



రామసముద్రం మండలం కే సి పల్లి పంచాయితీ మిట్ట యంబడి కి చెందిన మాధవరెడ్డి కుమారుడు మధుసూదన్ రెడ్డి 29 సంవత్సరాలు, గొర్రెల వ్యాపారం చేస్తుంటూ ఉండేవాడని. అదే పని మీద 21వ తారీకు పుంగనూరుకు వెళ్లి మళ్లీ తిరిగి రాలేదని రామసముద్రం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని రామసముద్రం ఎస్సై వెంకటసుబ్బయ్య తెలిపారు. అనంతరం రామసముద్రం ఎస్సై వెంకటసుబ్బయ్య విలేకరులతో మాట్లాడుతూ, తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్న కూటమి ప్రభుత్వం

**ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి**




తోట్టం బేడు, సెప్టెంబర్ 24,మనం న్యూస్. కూటమి ప్రభుత్వం రాష్ట్రం లోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తోందని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. కూటమి ఏర్పడి 100 రోజులు పాలన సందర్భంగా శ్రీ కాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం , పొయ్య గ్రామం లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలోఎమ్మెల్యే పాల్గొని ప్రజావేదిక ఏర్పాటు చేసి ప్రజలనుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.

## ఆశావర్కర్ల పై రాజకీయ వేధింపులు తగవు




శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 24,మనం న్యూస్.ఆశావర్కర్స్ పై రాజకీయ వేధింపులు మానుకోవాలని సీఐటీయూ అనుబంధ ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షురాలు లక్ష్మి అన్నారు. స్థానిక పుచలపల్లి సుందరయ్య భవన్ లో మంగళవారం ఆశాల యూనియన్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆశాలు ప్రజారోగ్యమే లక్ష్యంగా రాజకీయాలకతీతంగా అహర్నిశలు పని చేస్తున్నారని తెలిపారు. అయితే ప్రభుత్వాలు మారిన ప్రతీసారి పిచ్చుకపై బ్రహ్మాస్త్రంలాగా పాలకులు స్కీమ్ వర్కర్ల గొంతుపై కత్తి పెట్టి తొలగించాలని చూస్తున్నారని వాపోయారు. పాలకులు ఈ విధానానికి స్వస్తి పలకాలని హితవు పలికారు. అదేవిధంగా ఆశాలను ఈ మధ్య కాలంలో రాత్రి డ్యూటీలు కూడా చేయాలని బలవంతపెడుతున్నారనీ, చేయకుంటే శాఖాపరమైన తీసుకుంటామంటూ బెదిరిస్తున్నారని వాపోయారు. కనీసం వాచ్ మెన్ సౌకర్యం కూడా లేని పీహెచ్సీల్లో మహిళలకు రాత్రి డ్యూటీలు సమంజసమేనా అంటూ ప్రశ్నించారు. పెరిగిన నిత్యావసర ధరల రీత్యా ప్రభుత్వం తమికిస్తున్న రూ.10 వేల జీతం ఏ మూలకీ చాలడం లేదనీ, కనీస వేతనం చట్టం ప్రకారం రూ. 26 వేలివ్వాలని డిమాండ్ చేశారు. ఆశా యూనియన్ అధ్యక్షురాలు కవిత, కార్యదర్శి పి. లక్ష్మి, ఉషా, సరళ, చెంగాలమ్మ, రాణి, అను, సీఐటీయూ నాయకులు గంధం మణి తదితరులు పాల్గొన్నారు.

## సంతమైదానం సిపిఎం శాఖా కార్యదర్శిగా శ్రీనివాస్ ఎన్నిక



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 24,మనం న్యూస్. సంతమైదానం సీపీఎం శాఖా నూతన కార్యదర్శిగా నిడిగల్లు శ్రీనివాస్ నియమితులయ్యారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో మంగళవారం సంతమైదానం సీపీఎం శాఖా మహా సభ జరిగింది. ముఖ్య అతిథిగా సీపీఎం పట్టణ కార్యదర్శి గంధం మణి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ను నూతన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ సభ్యులు తీర్మానించారు. అనంతరం మూడేళ్ల కాలంలో పార్టీ చేపట్టాల్సిన కార్యాచరణ, ప్రజా పోరాటాలపై చర్చించి తుది నిర్ణయం తీసుకున్నారు. అంతకముందు సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్ర పటం వద్ద సభ్యులు అరుణాంజలి ఘటించారు. మూర్తి, కుప్పమ్మ, రాజా తదితరులు పాల్గొన్నారు.

## 13 తేదీన తప్పుడు మరియు ఫోర్జరీ డాక్యుమెంట్లు పెట్టి రిజిస్ట్రేషన్




వెదురు కుప్పం మండలం జక్కదన గ్రామ రెవెన్యూ గ్రామ లెక్కదాఖ లో గల సర్వే నెంబరు 513/16 లో 0.66 సెంట్స్ భూమి కి గల నకలి 1 బి అడంగల్ కాపీని తయారుచేసి పాకాల సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు 13-09-2024 వ తేదీన తప్పుడు మరియు ఫోర్జరీ డాక్యుమెంట్లు పెట్టి రిజిస్ట్రేషన్ చేసుకున్న ముద్దాయి అయిన %ం% జయ చంద్ర రెడ్డి %వా/శీ% పుల్లా రెడ్డి గంటా వారిపల్లి గ్రామం అను వ్యక్తిని వెదురుకుప్పం మండలం క్రైమ్ నెంబర్: 123/2024 యుహెచ్ 318(4) , 336(3), 340(2), 338 ఆర్/ డబ్ల్యూ 3( బి ఎన్ ఎస్ రిమాండ్ కు పంపించడం జరిగింది. ఎస్సై మాట్లాడుతూ ఫోర్జరీ డాక్యుమెంట్లు తయారీ చేసే వ్యక్తులను కఠినంగా శిక్షిస్తామని ఇటువంటి వారిని వదిలే ప్రసక్తి లేదని తెలియజేశారు. ఓజరి సంతకాలు గాని స్టాంపు నకిలీ పాస్ పుస్తకాలు ఇటువంటి ఏమైనా తయారు చేసే వ్యక్తులను నా దృష్టికి తీసుకొని రండి రిమాండ్కు పంపిస్తామని ఎస్సై తెలియజేశారు. కానిస్టేబులు ఆశీర్వాదం గణేష్ కోర్టులో ముద్దాయి ని హాజరు పరచడం జరిగింది .

## 26న కుప్పం ఎం పి డి ఓ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం: జిల్లా కలెక్టర్



కుప్పం ,సెప్టెంబర్ 24: కుప్పం ఎం పి డి ఓ కార్యాలయం లో 26 వతేది ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ను ఉ.10 గం.ల నుండి మ.1 గం.వరకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి నియోజక వర్గ, మండల స్థాయి అధికారులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని, నియోజకవర్గ ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ఈ కార్యకమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## మిట్టపల్లెలో పొలం పిలుస్తోంది: ఏవో సుధాకర్




సోమల సెప్టెంబర్ 24 మనం న్యూస్ :సోమల మండలం కందూరు పంచాయతీ పగడాలవారిపల్లి మిట్టపల్లి(కమ్మపల్లి)గ్రామాలలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. వ్యవసాయ, ఉద్యాన, పశువైద్య, మార్కెటింగ్, ప్రకృతి వ్యవసాయ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి సుధాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి మరియు వ్యవసాయ మంత్రి రైతుల శ్రేయస్సు లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారని తెలియజేశారు. అనంతరం వరి, వేరుశెనగ పంటల లో యాజమాన్య పద్ధతులను మరియు పంటల సాగులో నాణ్యమైన అధిక దిగుబడులను సాధించచడానికి పాటించాల్సిన మెళుకువలను రైతులకు తెలియజేశారు. వరి మరియు టొమాటో పంట పొలాలను సందర్శించి పురుగులు, తెగుళ్ళు వాటి నివారణ చర్యల పై వివరించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ద్రవ జీవామృతం ఎలా తయారు చేసుకోవాలో రైతులకు చేసి చూపించి, దాని వలన కలిగే ఉపయోగాలు రైతులకు తెలియజేశారు.

## ఎమ్మెల్యే ఉగ్ర సారధ్యంలో రూ.2 లక్షల చెక్కును కలెక్టర్‌కు అందజేసిన దొడ్డ వెంకటసుబ్బారెడ్డి



కనిగిరి సెప్టెంబర్ 24 మనం న్యూస్ : కనిగిరి నియోజకవర్గం కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సారధ్యంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డ వెంకటసుబ్బారెడ్డి ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా కు మంగళవారం 2 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేయాలనే బృహత్ సంకల్పంతో శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మంగళవారం పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి చెందితే పేద, మధ్యతరగతి ప్రజలు ప్రైవేటు కార్పొరేట్ హాస్పిటల్స్ కు వెళ్లలేని వారికి సౌకర్యం గా ఉంటుందని కలెక్టర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి కొరకు చేస్తున్న అభివృద్ధి పనులను అభినందించారు.

## రైతుల శ్రేయస్సు ముఖ్యమంత్రి లక్ష్యం




గుడిపాల 24 మనం న్యూస్ రైతుల శ్రేయస్సు అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పశుసంవర్ధక శాఖ జెసి ప్రభాకర్ జీజే ట్రస్ట్ చైర్మన్ చెన్నకేశవ నాయుడు అన్నారు మంగళవారం మండలంలోని బసవపల్లి శ్రీరంగంపల్లి పంచాయతీలో ఏవో మాధవి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించడమే పొలం పిలుస్తోంది కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అన్నారు రైతులకు సబ్సిడీలో విత్తనాలు పంట నష్టపరిహారం మార్కెట్లో గిట్టుబాటు ధర అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు ముందుంటుందని తెలిపారు అనంతరం నూతన వంగడాలు పంట దిగుబడిలో పాటించవలసిన యాజమాన్యం పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు కార్యక్రమంలో ఏవో మాధవి వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు

## పంట పొలాల పై రైతులకుఅవగాహన సదస్సు





బంగారుపాళ్యం సెప్టెంబర్ 24 మనం న్యూస్. మండలంలోని తుంబ ఈచమెరివారిపల్లి గ్రామ పంచాయతీ లలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగినది, మంగళవారం ఈ సందర్భంగా. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మరియు అనుబంధ శాఖలు పాల్గొని వారి వారి శాఖల ద్వారా అమలయ్యే పథకాల గురించి వివరించారు తర్వాత వరి మరియు మామిడి క్షేత్ర సందర్శన చేసి రైతులతో వరి మరియు మామిడి లో చీడపీడల నివారణ మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వ్యవసాయ అధికారి చిట్టిబాబుచర్చించడం జరిగింది. పశు వైద్యాధికారిణి లీలావతి పశుబీమా మరియు గాలికుంటు వ్యాధి నివారణ గురించి వివరించారు., ప్రకృతి వ్యవసాయం గురించి సి. ఆర్. పి. అంబికా గాంధీ వివరించారు. ఈ కార్యక్రమం లో పి. ఏ.సి.యస్. సి. ఈ. ఓ రామమూర్తి,, మార్కెటింగ్ శాఖ నుండి శేఖర్, ఏ. ఈ. ఓ. సాధరయ్య, రైతు సేవకేంద్రం సిబ్బంది యుగంధర్, హేమంత్, బ్లేస్సి మరియు రైతులు పాల్గొన్నారు

## కుటుంబ కలహాలతో ఉరేసుకుని వ్యక్తి మృతి

బంగారుపాలెం సెప్టెంబర్ 24 మనం న్యూస్. పాలేరు గ్రామపంచాయతీ పరిధిలో కుటుంబ కలహాలతో ఒక వ్యక్తి ఇంట్లోనే ఫ్యానుకు ఉరివేసుకొని మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.మంగళవారం ఉదయం ఐదు గంటల ప్రాంతంలో కుటుంబ కలలతో చలపతి అనే వ్యక్తి33. ఉరివేసుకొని బుద్ధి చెందిన సంఘటన పోలీసుల కథ మేరకు వివరాలు. అప్పుడప్పుడు ఇంట్లోనే చిన్న చిన్న గొడవలు వచ్చేదని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతి చెందిన చలపతికి భార్య పద్మ.కుమారుడు కుమార్తె ఉన్నారని తెలిపారు. మృతి చెందిన చలపతిని బంగారు పాల్యం ప్రభుత్వ తరలించి పోస్టుమార్టం నిమిత్తం నిర్వహించి కుటుంబ సభ్యులకు పోలీసులు అప్పగించారు



## తిరుమల లడ్డు పవిత్రతను కాపాడండి...

### కల్తీ చేసిన వారిపై చర్యలు తీసుకోండి .. హిందూ జాగరణ సమితి

### గోవింద నామస్మరణతో మార్మోగిన పుంగనూరు



పుంగనూరు సెప్టెంబర్ 24 మనం న్యూస్: తిరుమల లడ్డు పవిత్రతను కాపాడాలని కోరుతూ హిందూ జాగరణ ఆధ్వర్యంలో పుంగనూరు పట్టణంలో భారీ ర్యాలీ జరిగింది మంగళవారం పురవీధులలో గోవింద నామస్మరణంతో ర్యాలీగా నిరసన కార్యక్రమం చేపట్టారు తిరుమల నెయ్యిని కల్తీ చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు తిరుమల కొండపై ఇలాంటి చర్యలు పునరావృతం కాకూడదని ప్రభుత్వాన్ని కోరారు పట్టణంలో భారీగా ర్యాలీ గా గోకుల్ సర్కిల్ కి చేరుకుని మానవహారం నిర్వహించారు అనంతరం హిందూ జగనన్న సమితి పలు హిందూ సంఘాలు పోలీస్ స్టేషన్ కు చేరుకుని తిరుమల లడ్డు కల్తీ కి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పుంగనూరు సిఐ శ్రీనివాసులకు వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో హిందూ జాగరణ సమితి గౌరవాధ్యక్షుడు త్రిమూర్తి రెడ్డి హిందూ సంఘ నాయకులు రవిరాజు బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షుడు నర్సింహులు హిందూ జాగరణ సమితి సభ్యులు స్థానికులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారుద

## రాజంపేట నిషేధిత అటవీ ప్రాంతంలో ప్రవేశిస్తున్న 15 మంది అరెస్టు

### 4 కార్లు, రంపాలు, గొడ్డళ్లు స్వాధీనం



తిరుపతి క్రైమ్,24సెప్టెంబర్,మనం న్యూస్: అన్నమయ్య జిల్లా రాజంపేట పరిధిలోని సానిపాయ నిషేధిత అటవీ ప్రాంతంలోకి ప్రవేశిస్తున్న 15మందిని అరెస్టు చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు వారి నుంచి రంపాలు, గొడ్డళ్లు, నాలుగు కార్లు, ఒక మోటారు సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ ఇంచార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాలు మేరకు, టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ డి. మురళీధర్ సూచనలతో ఆర్ ఎస్ ఐ సురేష్ బాబు సుండుపల్లి నుంచి కొలిమిమిట్టా వైపు స్థానిక అటవీశాఖ అధికారులతో కలసి కూంబింగ్ చేపట్టారు. అక్కడ కొంతమంది నాలుగు కార్ల లో దిగుతూ కనిపించారు. వారిని హెక్కరించి చుట్టుముట్టగా, వారిలో కొందరు పారిపోయారు. అయితే టాస్క్ ఫోర్స్ సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి 15 మందిని పట్టుకున్నారు. వారిలో నలుగురు అన్నమయ్య జిల్లాకు చెందిన వారు కాగా 11మంది తమిళనాడు వేలూరు జిల్లాకు చెందిన వారుగా గుర్తించారు. వారి నుంచి రంపాలు, గొడ్డళ్లు స్వాధీనం చేసుకున్నారు. వారు ప్రయాణించిన నాలుగు కార్లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వారిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించగా, సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### ట్రావెల్స్ యజమానులకు ఎస్పీ హెచ్చరిక

ట్రావెల్స్ యజమానులు కార్లు అద్దెకు ఇచ్చేముందు విచారించి ఇవ్వాలని ఎస్పీ పీ శ్రీనివాస్ తెలిపారు. స్మగ్లింగ్ లాంటి కార్యకలాపాలకు ఉపయోగించే వారికి ఇవ్వడం వల్ల యజమానులు కూడా బాధ్యులు కావాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్లు స్వాధీనం చేసుకుంటామని, అదే సమయంలో విచారణ ఎదుర్కొనాల్సి ఉంటుందని తెలిపారు.

## కుప్పం మునిసిపాలిటీ లో ప్రాయశ్చిత దీక్ష కార్యక్రమం



కుప్పం సెప్టెంబర్ 24 మనం న్యూస్: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కుప్పం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ప్రాయశ్చిత దీక్ష చేపట్టడం జరుగుతుందని కుప్పం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు, తిరుమల లడ్డూ కల్తీ కి కారణమైన వారిని ఘటనంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. తిరుమల లడ్డులో జంతువుల కొవ్వును కలపడం దారుణమన్నారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమలలో ఇలాంటి ఘటనలు ఎప్పుడూ చూడలేదన్నారు. తప్పు చేసిన వారిని కలియుగ వెంకటేశ్వర స్వామి వదిలే ప్రసక్తే లేదన్నారు.

## లడ్డూ ప్రసాదంలో పొగాకు పొట్లం ఉన్నది వాస్తవం కాదు-టీటీడీ



తిరుమల,24సెప్టెంబర్,మనం న్యూస్:పవిత్రమైన శ్రీవారి లడ్డు ప్రసాదంలో పొగాకు పొట్లం ఉన్నట్లు, కొంతమంది భక్తులు సోషల్ మీడియాలో వైరల్ చేయడం భావ్యం కాదు. తిరుమలలోని లడ్డు పోటులో శ్రీ వైష్ణవ బ్రాహ్మణులు అత్యంత భక్తిశ్రద్ధలతో, నియమ నిష్ఠలతో, శ్రీవారి లడ్డూలను ప్రతిరోజు లక్షలాదిగా తయారు చేస్తారు. ఈ లడ్డూల తయారీ కూడా సీసీటీవీల పర్యవేక్షణలో ఉంటుంది. ఇంతటి పకడ్బందీగా లడ్డులు తయారు చేసే వ్యవస్థలో ఈ విధంగా పొగాకు ఉన్నట్లు ప్రచారం చేయడం శోచనీయం.

## ప్రియురాలిని కలిసేందుకు మారువేషంలో వచ్చిన ప్రియుడు..



కుప్పం సెప్టెంబర్ 24 మనం న్యూస్: కుప్పం పట్టణం సంబంధించి ప్రైవేటు వైద్యం విద్య కళాశాల మహిళా వసతి గృహంలో ఉన్న ప్రియురాలని కలిసేందుకు ప్రియుడు ప్రయత్నించి పట్టుబడిన ఘటన ఆదివారం జరిగింది. పోలీసుల వివరాల మేరకు, కేరళ రాష్ట్రం త్రిసూరకు చెందిన ఓ విద్యార్థిని కళాశాల వసతి గృహంలో ఉంటూ రెండవ సంవత్సరం నర్సింగ్ చదువుతోంది. ఈ నేపథ్యంలో అదే ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి బెంగళూరులో కుకింగ్ పనులు చేసుకుంటూ ఉపాధి పొందుతున్నాడు. కాగా రెండేళ్ల కిందట వీరిద్దరూ కేరళలో చదువుతూ ప్రేమించుకున్నారు.బెంగళూరు నుంచి కుప్పం చేరుకున్న అతను ఎలాగైనా వసతి గృహం సిబ్బందికి అనుమానం రాకుండా బురఖా ధరించి తన ప్రియురాలాన్ని కలిసేందుకు వసిదు గృహంలోకి ప్రవేశించే క్రమంలో సిబ్బంది అప్రమత్తమై అనుమానంతో తనిఖీ చేశారు. దీంతో యువకుడు పట్టుబడ్డాడు. కళాశాల అధికారుల సూచన మేరకు పోలీసులకు యువకుడిని అప్పగించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ అరుణ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, గుడిపల్లి మండల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నారా చంద్రబాబునాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం




శాంతిపురం మండలం సెప్టెంబర్ 24 మనం న్యూస్ : మండల పరిధిలోని మఠం గ్రామంలో మంగళవారం ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ నేతలు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన వందరోజుల పాలనలో నిరుద్యోగ యువతకు మెగా డీఎస్సీ, పేదల కోసం అన్న క్యాంటీన్లు, ఒకేసారి 1000 పెంచి 4 వేల రూపాయలు ఇస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛను, ప్రతి నెల ఒకటో తారీఖునే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం జరిగిందని ప్రజలకు వివరించారు. అలాగే విజయవాడ నగరం వరదలతో విలవిలలాడుతున్నప్పుడు,పది రోజులపాటు బస్సులో ఉండి నిద్రాహారాలు మాని ప్రజలను ఓ తండ్రిలా కాపాడిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఏపీ ఆర్ కుమార్,మండల వ్యవసాయ అధికారి జి అప్పోజి, మఠం గ్రామపంచాయతీ సర్పంచ్ మురళి,ఎంపీటీసీ చంద్రప్ప,ఏ.రవి,జయపాల్, ఏ.మంజునాథ్,గోపి,మాజీ సర్పంచ్ వెంకటరమణ, నారాయణరెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సేవ సంఘముకు కొంతఫలము కేటాయించండి




రేణిగుంట సెప్టెంబర్ 24,2024: శ్రీకాళహస్తి నియోజకవర్గం సంబంధించి తిరుపతి బ్రాహ్మణ కో-ఆపరేటివ్ తేదీ సొసైటీ ద్వారా రుణములు పొందినటువంటి వారికి ఆ సంస్థ తరఫున శ్రీ చిత్రపు హనుమంతరావు, శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ బొజ్జల సుధీర్ రెడ్డి నివాసం అయినటువంటి ఊరందూరు గ్రామంలో వారికి చెక్కులను అందజేయడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలైనటువంటి బ్రాహ్మణులకు టిడిపి ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని భవిష్యత్తులో ఇలాంటివి మరెన్నో కూడా అందజేయడం జరుగుతుంది అని తెలియ చేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో రేణిగుంట బ్రాహ్మణ సేవా సంఘంకు సంబంధించినటువంటి సభ్యులు శ్రీ సుధీర్ రెడ్డి కి రేణిగుంట మండలంలో బ్రాహ్మణులు వివిధ రకములైన కార్యక్రమములు నిర్వహించుటకు బ్రాహ్మణ సేవా సంఘంనకు కొంత స్థలమును కేటాయించవలసినదిగా సంఘం సభ్యులు తరఫునుంచి వినతి పత్రాన్ని ఎమ్మెల్యే ఇవ్వటం జరిగింది అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా కూడా స్పందించి వీలైనంతవరకు త్వరలోనే ఏర్పాటు చేయగలము అని తెలుపటం జరిగినది ఈ కార్యక్రమంలో రేణిగుంట బ్రాహ్మణ సేవా సంఘము సభ్యులు పాల్గొనడం జరిగినది.

## క్రీడారంగంలో తపస్య విద్యార్థుల విజయఢంకా



రేణిగుంట సెప్టెంబర్ 24,2024: స్థానిక రేణిగుంట, డా? బషీర్స్ తపస్య స్కూల్ లోని విద్యార్థులు క్రీడారంగంలో విశేష ప్రతిభను కనబరిచారని తపస్య అధినేత "విక్రమ్ శాలీ" ఒక ప్రకటనలో తెలియజేసారు. మంగళవారం జరిగిన ఎస్ జి ఎఫ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ శ్రీకాళహస్తి నియోజకవర్గ స్థాయి లో జరిగిన క్రిడల్లో తపస్య విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు . విద్యార్థుల వివరాలు భవిష్య, 100మీటర్లలో మరియు 200 మీటర్లలో ప్రథమస్థానం, విశ్వచైతన్య 100మీటర్లలొ ప్రథమస్థానం మరియు 200 మిటర్లలో 2వ స్థానం లో గెలిచారు. రాధ 400 మీటర్లలో ప్రథమ స్థానంలో నిలిచారు. లతిక లాంగ్ జంప్ లో 3 వ స్థానం ను సాధించారు. విజేత విద్యార్థలకు అభినందనలు తెలియజేశారు. విజేత విద్యార్థుల తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించాలని డైరెక్టర్ కె.అనుష తెలియజేసారు. ఇంతటి విజయానికి కారణం అయిన వంశీ నీ అభినందించారు.

## గట్టు వెంకటేశ్వర స్వామి ఆలయానికి రోడ్డు పనులు వేగవంతం



రామసముద్రం,సెప్టెంబర్ 24 మనం న్యూస్:రామసముద్రం మండలం చెంబకూరు పంచాయతీలో వెలసిన శ్రీ గట్టు వెంకటేశ్వర స్వామి ఆలయానికి రోడ్డు పనులు వేగవంతం చేశారు. మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష ఆధ్వర్యంలో గట్టు వెంకటేశ్వర స్వామి ఆలయానికి దాదాపు రెండు కిలోమీటర్ల మేర సిమెంట్ రోడ్డు . ప్రసిద్ధిగాంచిన పురాతనమైన ఆలయానికి రోడ్డు వేయిస్తున్నదుకు గ్రామ ప్రజలు భక్తులు ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రోడ్డును చంబకూరు తెలుగుదేశం నాయకులు టేకుపల్లి రమణ,రామ్మూర్తి ఆధ్వర్యంలో వేయిస్తున్నట్లు మండల నాయకులు తెలియజేశారు.

## మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పి యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో మా మంచి ప్రభుత్వం పై ప్రజా వేదిక





వరదయ్యపాలెం, సెప్టెంబర్ 24, మనం న్యూస్,కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు ఐనా సందర్బంగా %జాచీ% పల్లి పంచాయతీ మిట్ట హరిజన వాడ లో రేపు ఉదయం 10:00 గంటలకు అధికారుల సమక్షంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పి. యుగంధర్ రెడ్డి %ఉ% మండల కూటమి నాయకులు ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం ప్రజ వేదిక కార్యక్రమంలిసత్యవేడు నియోజవర్గంవరదయ్య పాలెం మండలం కూటమి పార్టీల నాయకులు అందరు పల్గొనవలెను ప్రజలు తమ గ్రామం లోని వ్యక్తిగత కుటుంబ మరియు అనేక సమస్యలను పరిష్కారం కోసం అభ్యర్థనను కూడా తెలుపగలరు

# అసెంబ్లీకి సింహద్వారం మేము ఏర్పాటే చేస్తాం

**రాష్ట్ర వడ్రంగి కార్పొరేషన్ అధ్యక్షులు**

**వరద బాధితులకు వడ్రంగి కార్పొరేషన్ సహాయం**

**తాటికొండ రంగబాబు**



ఇటీవలి వరదలకు అతలాకుతలమైన విజయవాడ బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పెంటర్స్ వడ్రంగి అసోసియేషన్ తరపున ఆర్థిక సాయం సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రిని కలసి వారి సహాయనిధికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పెంటర్స్ వడ్రంగి అసోసియేషన్ తరపున ఒక లక్షా ఇరవై వేల నూటపదహారు రూపాయల చెక్కును అందించడం జరిగిందని రంగబాబు తెలియజేసారు. ఇదికాక పాయకాపురం నందు ఒక వంద కార్పెంటర్ కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించడం జరిగింది. ఇదే సందర్భంలో ముఖ్యమంత్రికి వినతి పత్రాన్ని అందించి ప్రజాస్వామ్య దేవాలయమైన నూతన శాశ్వత అసెంబ్లీకి రాష్ట్రంలో వడ్రంగి వృత్తి దారుల భాగస్వామ్యంతో సింహద్వారం "దర్వాజ,తలుపులు ఎంతకర్చైనా మా కర్చుతోనే తయారు చేసి ఇస్తామని తెలియజేశారు. ఇది వడ్రంగి వృత్తి దారుల ఆత్మగౌరవ సూచికగావభావిస్తామని తెలియజేస్తామన్నారు

అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య శ్రీ లో మార్పులు తెచ్చి మిషన్లమీద ప్రమాదాలు జరిగే వారికి తక్షణమే ఏ ప్రైవేటు హాస్పిటల్ లోనైన ఉచిత వైద్యం అందేలా చూడాలని ,నిబంధనలు మార్చాలని,మా వృత్తి దారుల అభివృద్ధి, సంక్షేమ, సాధికారికతకు ప్రత్యేక వృత్తి పరమైన వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని ,వర్కు షెడ్డులకు స్థలాలు కేటాయించాలని అభ్యర్థించడం జరిగింది ఈ కార్యక్రమానికి సహకరించిన రాష్ట్రంలో ప్రతి వడ్రంగి వృత్తి దారుడికి ధన్యవాదాలు అసోసియేషన్ తరపున తెలియజేస్తున్నాము అన్నారు

కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి నరసింహమూర్తి, కోశాదికారి షేక్ షంషీర్ కి,వర్కింగ్ ప్రెసిడెంట్ గుగ్గిలపు శ్రీనివాస్ కి,రాష్ట్ర కమిటీ మీడియా ఇంచార్జ్ ,లక్కోజు సుబ్రమణ్యం, కాకినాడ జిల్లా కన్వీనర్ సత్యనారాయణ కి కార్యక్రమంలో బాగస్వాములైన ఉత్తరాంధ్ర కన్వీనర్వనమోజు శివాజీకి,రాష్ట్ర ప్రచార కార్యదర్శి చిట్టిమోజు క్రిష్ణ, తాడేపల్లిగూడెం అధ్యక్షులు కామేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్స్ సైకియార్టి విభాగం నందు జాతీయ పోగాకు నియంత్రణ కార్యక్రమం







శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) నందు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 24.09.2024వ తేది మంగళవారం ఉదయం 11.00 గం?లకు స్విమ్స్ శ్రీ పద్మావతి హాస్పిటల్లోని సైకియార్టీ విభాగం నందు కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి గౌ।।ఎ జగత్ ప్రకాష్ నడ్డా గారితో జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా వర్చువల్ పద్ధతిలో 'యువత కోసం పొగాకు రహిత ప్రచారం 2.0'ను ప్రారంభించడం జరిగిందని మెడికల్ సూపరింటెండెంట డా? రామ్ గారు తెలియజేశారు.

ఈ కార్యక్రమాన్ని సైకియార్టి విభాగాధిపతి డా।।ఎ గణేష్ కుమార్, శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా? ఉషాకళావత్, సైకియార్టి సీనియర్ రెసిడెంట్ డా? దుర్గాంజలి, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి శశికళ, సూపరింటెండెంట్ ధనలక్ష్మి మరియు జూనియర్ డాక్టర్స్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని వర్చువల్ పద్ధతిలో ప్రారంభించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సైకియార్టి విభాగాధిపతి డా? గణేష్ కుమార్ గారు మాట్లాడుతూ... పొగాకు వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి ప్రజలకు అవగాహన కలిగించే లక్ష్యంతో ఈ రోజు కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి గౌ।।ఎ జగత్ ప్రకాష్ నడ్డా గారితో వర్చువల్ పద్ధతిలో ప్రారంభించిన యువత కోసం పోగాకు రహిత ప్రచారంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అలాగే పోగాకు వాడకం వల్ల కలిగే ప్రభావాలను, పొగాకు వాడాకానికి బానిసైన చాలా మంది పేషంట్లు నిత్యం మా దగ్గరకు వస్తుంటారు. పొగాకు ఎక్కువగా యువతలో కనిపిస్తుంది. ముఖ్యంగా యంగ్ ఏజ్లో స్టార్ట్ అవుతుంది. దీనిని ముందుగానే అరికట్టడం చాలా ముఖ్యం. పొగాకు త్రాగేవారిలో ఎక్కువ శాతం ఆందోళన, యాంగ్జిట్, డిప్రెషన్ మరియు ఆల్కహాల్ అడిక్షన్ ఎక్కువగా వుంటాయి. దీనికి తగిన వైద్యం స్విమ్స్ మెడిసిన్ మరియు కౌన్సిలింగ్ రూపంలో వుంది. దీనికి తగిన వైద్యం తీసుకోకపోతే, శారీరకంగా, మానసికంగా, సోషియల్ గా ఇబ్బంది పడే అవకాశం చాలా ఎక్కువగా వుంటుందన్నారు. శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా।।ఎ ఉషాకళావత్ గారు మాట్లాడుతూ... పొగత్రాగడం, పొగత్రాగే వారికి ఆరోగ్యహాని కలిగించడమే కాకుండా పొగను పీలుస్తూ ఉన్న పక్కవారి ఆరోగ్యానికి కూడ హాని కలిగిస్తుందని, పొగాకు ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా పర్యావరణంపై కూడా అనేక విధాలుగా చెడు ప్రభావం చూపుతుందని తెలియజేశారు. అదే విధంగా విద్యార్థులు పోగాకు వినియోగించడం వల్ల కలిగే నష్టాలను ప్రజలకు తెలియజేయడం వలన కొంత మేరకు వారిని చైతన్యం చేయచ్చునని తెలిపారు.

## కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ లో ఘనంగా

# జాతీయ సేవ పథకం ఎన్ ఎస్ ఎస్ ఆవిర్భావ దినోత్సవం




కుప్పం సెప్టెంబర్ 24 మనం న్యూస్: కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ లో జాతీయ సేవా పథకం ఎన్ ఎస్ ఎస్ ఆవిర్భావ దినోత్సవను 24 వతేది ఘనంగా నిర్వహించినారు . ఈ కార్యక్రమానికి బి సి ఎన్ విద్యాసంస్థల చైర్మన్ బి.సి నాగరాజ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు,ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సేవా కార్యక్రమాల్లో, విద్యా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థి దశనుంచే సేవ భావం, క్రమశిక్షణ, సమాజం పై అవగాహనా కల్పించేందుకు జాతీయ సేవ పథకం ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు .ప్రజలను సమాజ సేవ పట్ల చైతన్య పరచడములో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ కృషి వెలకట్ట లేనిదని తెలిపారు . సమాజ సేవను తమసేవగా భావించే భావజాలం విద్యార్థి దశ నుంచే అలవాటు చేయడం ద్వారా దేశ భవిష్యత్తుకు పునాదులు వేసినట్లవుతుందని తెలిపారు.

కళాశాల ప్రిన్సిపాల్ డా .%ూ% .సుధాకరబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 24న, భారతదేశం జాతీయ సేవా పథకం దినోత్సవాన్ని ఎన్ ఎస్ ఎస్ డే జరుపుకుంటామని, మహాత్మా గాంధీ శతజయంతి సంవత్సరం (1969), సెప్టెంబర్ 24న, 37 సంస్థల నుండి 40, వేలమంది విద్యార్థి వాలంటీర్లతో జాతీయ సేవా పథకం ఎన్ ఎస్ ఎస్ ప్రారంభించబడిందని, స్వాతంత్ర్యం తరువాత, ఎస్. రాధాకృష్ణన్ నేతృత్వంలోని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ యూ జి సి విద్యా సంస్థలలో స్వచ్ఛంద జాతీయ సేవను అమలు చేయాలని సూచించిందని తెలిపారు . ఎన్ ఎస్ ఎస్ యొక్క చిహ్నం ప్రపంచ- ప్రసిద్ధ కోణార్క్ సూర్య దేవాలయం యొక్క రథ చక్రము నుండి ప్రేరణ పొందిందిని, చక్రం సమయం మరియు ప్రదేశంలో జీవిత ప్రయాణాన్ని సూచిస్తుందిని, చక్రం యొక్క ఎనిమిది బార్లు రోజులోని 24 గంటలను ప్రతిబింబిస్తాయిని,ఎరుపు రంగు స్వచ్ఛందంగా, ఉత్సాహంగా, చురుకుగా, ఉత్సాహంగా మరియు ఉల్లాసంగా ఉండే యవ్వన రక్తంతో నిండి ఉందని మరియు నేవీ బ్లూ కలర్ వంటి విశ్వాన్ని సూచిస్తుందని తెలిపారు

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మాధవన్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ నినాదం నాట్ మీ బట్ యూ అనేది ప్రజాస్వామ్య జీవనస్ఫూర్తిని సూచిస్తుందని మరియు నిస్వార్థ సేవ యొక్క అవసరాన్ని నొక్కి చెబుతుందని తెలిపారు అనంతరం బిసియన్ విద్యాసంస్థల చైర్మన్ నాగరాజు, కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపల్ భాస్కరన్, కళాశాల ప్రాగణంలో మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో పిఆర్ఓ ప్రవీణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ గంగాధరన్, అధ్యాపకులు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

## మెగా జాబ్ మేళా క్యాలెండర్‌ను ఆవిష్కరించిన

# శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి



కనిగిరి సెప్టెంబర్ 24 మనం న్యూస్: కనిగిరి నియోజకవర్గం, ప్రకాశం జిల్లా మరియు ఎస్ డి అండ్ టి డిపార్టెంట్, ఎంప్లాయిమెంట్ ఎక్చేంజ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ డీఆర్ డి ఎ, సీడప్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన జిసి అండ్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ కనిగిరి నందు ఉదయం 9 గంటల నుండి 20 కంపెనీలతో మెగా జాబ్ మేళా వాల్ పోస్టర్ ను మంగళవారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విడుదల చేశారు. ఈ మెగా జాబ్ మేళలో ఆల్ సెట్ బిజినెస్ సొల్యూషన్స్, అపెక్స్ సొల్యూషన్స్, బ్రహ్మ సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ, జాయ్ అలుకాస్ జ్యువలరీ, ముత్తూట్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఎస్బిఐ కార్డ్స్, భగీరథ కెమికల్స్, హెటెరో లాబ్, మెడలో ఫ్లెక్స్ టెక్ సొల్యూషన్స్, అమర్ రాజా బ్యాటరీస్, ఇనుజు మోటార్స్, నవభారత్ ఫెర్టిలైజర్స్, గూగుల్ పే, ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్, టాటా క్యాపిటల్, సాయి ధరణి రియల్ ఎస్టేట్ అండ్ మార్కెటింగ్ సర్వీసెస్, డిక్సన్ టెక్నాలజీస్, ప్రీమియర్ ఎనర్జీస్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ తదితర కంపెనీలు పాల్గొన్నాయి. కావున 10 వ తరగతి, ఇంటర్, ఐటిఐ, డిప్లమా, డిగ్రీ, బీటెక్, ఏదైనా పీజీ పూర్తి చేసిన వారందరూ ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలెను, ఈ ఉద్యోగమేళలో ఎంపికైన వారికి కనీస జీతం నెలకు 10 వేల నుండి 25 వేల వరకు జీతం పొందే అవకాశం ఉంటుంది. జిల్లాలో 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల లోపు యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జి రవి తేజ యాదవ్ తెలియజేశారు. వివరాలకు టోల్ ఫ్రీ నెంబర్ 9988853335, మొబైల్ నెంబర్ 800882283,1,7997151082 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె ఉషారాణి, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ ఏ బాలకృష్ణ, ఏపీ ఎస్ఎస్ డిసి, స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ ఆర్ బెనర్జీ బాబు, మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# గత ఐదేళ్లు ఒక రాక్షసుడితో పోరాడాం

**అతడో సైకోఅతని కింది వారు పిల్ల సైకోలు**

**ఎప్పుడూ కుప్పం గడ్డ టీడీపీ అడ్డాయే**

**పార్టీ విజయం కోసం కష్టపడిన వారికి గుర్తింపు ఉంటుంది**

**ఎవరూ బాధపడోద్దు. లోటు పాట్లు సరి చేసుకుందాం**

**పార్టీని మరింత బలోపేతం చేసుకుందాం**





కుప్పం సెప్టెంబర్ 24 మనం న్యూస్ : కుప్పం నియోజకవర్గ సంబంధించి గత ఐదేళ్లు మనమంతా జగన్ అనే ఒక రాక్షసుడితో పోరాటం చేశామని, పోరాటంలో విజయం సాధించిన తరువాత ప్రజలకు ఆ రాక్షస పాలన నుంచి విముక్తి లభించిందని తెలుగుదేపార్టీ నేతలు అన్నారు. బూత్ ఇంచార్జి రాజేంద్ర మాట్లాడుతూ ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మనందరి కష్టం వల్ల ఘన విజయం సాధించామన్నారు. ఈ ఘన విజయం అందరి సహకారం వల్లే సాధ్యమైందన్నారు. ఆ ఎన్నికలు ఒకఎత్తయి రాష్ట్రం మొత్తం కుప్పం వైపు చూసేలా ఇక్కడి రాజకీయం జరిగిందన్నారు. అలాంటి ఉద్యమాలుపోరాటాలు చేశామన్నారు. విజయం కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఎన్నికల్కెన తరువాత కొన్ని పుల్ల విరుపు మాటలు వినబడుతున్నాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, లోటు పాట్లను సరి చేస్తున్నామన్నారు. మహిళల భద్రత కోసం మీ భద్రత మా బాధ్యత కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, తిరుమల లడ్డూలో జరిగింది అపచారమని స్పష్టం చేశారు. తెలిసి చేసినా, తెలియక చేసినా తప్పు తప్పే అని అన్నారు. వ్యాపార సంస్థగా, రాజకీయ పునరావాస కేంద్రంగా, వారికి కావలసిన పనులు చేయించుకునేందుకు టీడీని ఉపయోగించుకున్నారన్నారు. ఏద్కెనా మళ్లీ ప్రజల మనోభావాలను కాపాడే బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీసుకున్నారన్నారు. భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చాలా ముందు చూపు ఉన్న వ్యక్తి అని కొనియాడారు. ఆయనపై ప్రజలకు ఉన్న అభిమానం వల్లే ఇంతటి ఘన విజయం ఆయన సొంతమైందన్నారు. ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ చాలా కష్టపడి పని చేశారన్నారు. కుప్పం గడ్డ టీడీపీ అడ్డా అని మరోసారి నిరూపితమైందన్నారు. 100 రోజుల పాలనలోనే ప్రజలకు మంచి చేసిన ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం మంచి ఖ్యాతి గడిచిందన్నారు. వైసీపీ అధికారంలోకి రాగానే ఇష్టానుసారంగా టీటీడీ బోర్డు సభ్యులను నియమించారన్నారని ఆరోపించారు. కనపడిన వారందరినీ ఎక్స్అఫిషియో సభ్యులుగా నియమించారని ఆక్షేపించారు. 'శ్రీవారి దర్శనం టికెట్లను ఇష్టారీతిగా విక్రయించుకున్నారని ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాల కోసం టీటీడీని వినియోగించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో, కార్యకర్తలు, నాయకులు,అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికులకు మద్యం షాపులు కేటాయించడం హర్షనీయం

**కూటమి ప్రభుత్వాన్ని కొనియాడిన (బీసీ సంక్షేమ సంఘం గౌడ్ కులస్తులు**




కల్లుగీత జీవనాధారంగా జీవించే (గౌడ్ కులస్తులు) గీత కార్మికులకు మద్యం దుకాణాలలో.. 10% రిజర్వేషన్ కల్పించడం హర్షణీయమని .. బీసీ సంక్షేమ సంఘం నాయకులు కూటమి ప్రభుత్వాన్ని కొనియాడారు. తిరుపతి ప్రెస్ క్లబ్లో మంగళవారం మీడియా ముందు బీసీ సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షులు కల్లూరు నాగరాజు గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో .. గౌడ్ కులస్తులు బత్తి కృష్ణయ్య గౌడ్ మాట్లాడుతూ.. లైసెన్స్ కలిగిన కల్లు కార్మికులకు ఇచ్చిన ఈ అవకాశం.. బీసీలలోని ఇతర కులస్తులు ఈర్ష్య పడకూడదని కోరారు. గౌడ్ కులస్తులు వారి లైసెన్సులను దుర్వినియోగం చేయకూడదన్నారు.

## సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా జెసి విద్యాధరి



బంగారుపాళ్యం సెప్టెంబర్ 24. మనం న్యూస్ఫ చిత్తూరు జిల్లా,పూతలపట్టు నియోజకవర్గం,బంగారుపాలెం మండల పరిధిలోని, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని మంగళవారం చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి సందర్శించి తనిఖీ చేశారు. 63 మంది ఉండాల్సిన విద్యార్థినులు, 62 మంది హాజరు కావడంతో, తర్వాత స్టాక్ రికార్డులను పరిశీలించారు. రికార్డులు సక్రమంగా ఉండడంతో సంతోషం వ్యక్తం చేశారు.

నాడు నేడు కమిటీలో టాయిలెట్స్ పనులను పరిశీలించారు. తొందరగా పనులను పూర్తి చేయాలని ఉన్నత పాఠశాల హెచ్ఎం కు సూచించారు.కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ డిడి రాజ్యలక్ష్మి, మండల తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్, సర్వేయర్ లావణ్య, హాస్టల్ వార్డెన్ గీత తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలక వాహనాల షెడ్ తనిఖీ చేసిన కమిషనర్ నరసింహ ప్రసాద్



(చిత్తూరు,సెప్టెంబర్ 24 మనం న్యూస్) : నగరపాలక సంస్థ వాహనాల షెడ్డును కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ తనిఖీ చేశారు. మంగళవారం కమిషనర్ వాహనాల షెడ్ తనిఖీ చేసి.. వాహనాల స్థితిగతులపై ఆరా తీశారు. పారిశుద్ధ్య కార్యక్రమాల కోసం ఎన్ని వాహనాలు వాడుతున్నారు? ప్రస్తుతం రన్నింగ్ లో ఎన్ని ఉన్నాయి? మరమ్మతులు ఎన్నింటికి చేయించాలి? ఏ విధంగా చేస్తున్నారు అనే అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. రిపేరులో ఉన్న వాహనాలను సత్వరం బాగు చేయించాలని ఆదేశించారు. రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు. అనంతరం కమిషనర్ మస్టర్ పాయింట్ ను తనిఖీ చేసి పారిశుద్ధ్య కార్మికుల హాజరు నమోదును పరిశీలించారు. నిర్దేశించిన సమయంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పక్కాగా చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ నరసింహ, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఫీల్డ్, ఓపీ సిబ్బంది మద్దతు కొనసాగించి వారికి వారి సమ్మె

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చిత్తూరు జిల్లా తరపున సంఘీభావం**

కాణిపాకం సెప్టెంబర్ 24 మనం న్యూస్: సర్వీస్ లో ఉన్న డాక్టర్ లకు పీజీ ఇన్ సర్వీస్ కోటా ప్రభుత్వం తగ్గించి వారి కి అన్యాయం చేసి నందువలన వారికి తిరిగి పూర్వపు పద్ధతి లోనే కోటా పునరిద్ధరించేవరకు వారికి ఫీల్డ్ సిబ్బంది మరియు ఓపీ సిబ్బంది మద్దతు కొనసాగించి వారికి వారి సమ్మె కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చిత్తూరు జిల్లా తరపున సంఘీభావం తెలుపుతున్నాం అని జిల్లా అధ్యక్షులు వి .శివయ్య జిల్లా కోశాధికారి

డి.దేవకుమార్ తెలియజేశారు అలాగే కాణిపాకం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పక్షాన కూడా వారికి సంగీబావం తెలపడమైనది.

## సామాజిక సేవ లో విద్యార్థుల పాత్ర కీలకం




కుప్పం సెప్టెంబర్ 24 మనం న్యూస్: సామాజిక సేవ లో విద్యార్థుల పాత్ర కీలకమని కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా: జె. లక్ష్మీ నారాయణ అన్నారు. మంగళవారం కళాశాల ఆవరణలో ఎన్. ఎస్. ఎస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎన్. ఎస్. ఎస్ వాలంటీర్లు సామాజిక సేవా దృక్పదాన్ని అలవరుచు కోవాలని, దేశాభివృద్ధి కి సహాయపడాలని సూచించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మరియు ఎన్. ఎస్. ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వి. నారాయణ మూర్తి మాట్లాడుతూ ఎన్. ఎస్. ఎస్ అనేది విద్యార్థులకు మరియు సమాజానికి వారధి లాంటిదని , విద్యార్థులు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో చురుకు గా పాల్గొనాలని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో ఐ.క్యూ. ఎ.సి కో ఆర్డినేటర్ ప్రదీప్ కుమార్, అధ్యాపకులు శశికుమార్, చంద్ర బాబు, రాజ్యలక్ష్మీ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చెట్లు నాటే కార్యక్రమం



కుప్పం సెప్టెంబర్ 24 మనం న్యూస్: ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో మంగళవారం ఎన్.ఎస్.ఎస్.డే సందర్భంగా చెట్లు నాటుట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఉపాధ్యక్షులు ఆచార్య ఎమ్. దొరస్వామి రిజిస్ట్రార్ ఆచార్య వి. కిరణ్ కుమార్ డీన్ ఆచార్య కె. శ్యామల , కో ఆర్డినేటర్ ఆచార్య ఆర్. యశోద ఎన్. ఎస్. ఎస్. ముఖ్య ఉద్దేశాన్ని పిల్లలకు తెలియజేశారు.ఆత్మీయ అతిథి ఆచార్య డి.వి. శ్రవణ్ కుమార్ ఎన్.ఎస్.ఎస్.ముఖ్య సందేశాన్ని, సేవాభావాన్ని ప్రతి ఒక్కరు అలవరచుకోవాలని పిల్లలకు తెలియజేశారు.అలాగే ఉపాధ్యక్షులు, రిజిస్ట్రార్, డీన్ ఉపాధ్యాయులు , మరియు విద్యార్థులు ఒక్కొక్కరు ఒక చెట్టు చొప్పున నాటడం జరిగింది. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఎన్.ఎస్.ఎస్. డే సందర్భంగా ప్రసారాంగ ప్రాంగణం, పరిసరప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమంలో దాదాపు 70 మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ కోర్సులకు సంబంధించిన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.ఉపాధ్యక్షులు ఆచార్య %వీ%. దొరస్వామి , రిజిస్ట్రార్ ఆచార్య వి.కిరణ్ కుమార్,డీన్ అకడమిక్ అఫైర్స్ కె. శ్యామల , కో ఆర్డినేటర్ ఆర్. యశోద ఆచార్య బి. శ్రీనివాస్, డా.టి. శోభారాణి, డా. ఏ. కిశోర్ కుమార్ , అధ్యాపకులుఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు.

## సంపూర్ణ పారిశుధ్య కార్యక్రమం పై ర్యాలీ





శాంతిపురం మండలం సెప్టెంబర్ 24 మనం న్యూస్: మండల పరిధిలోని రాళ్ళబూదుగూరు గ్రామ పంచాయితీలో సంపూర్ణ పారిశుధ్య కార్యక్రమాన్ని (డీప్ శానిటేషన్ డ్రైవ్) నిర్వహించారు. చిత్తూరు జిల్లా కలెక్టర్ మరియు కుప్పం కడ  పథక సంచాలకుల ఆదేశాల ప్రకారం మండలంలో గత రెండు వారాలుగా ఈ కార్యక్రమాన్ని మండలం అంతటా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య మైనటువంటి ముళ్ళ పొదలు తొలగించుట, సైడ్ డ్రైన్ శుభ్రం చేయుట, చెత్త దిబ్బలు మరియు పేడ దిబ్బలు తొలగించుట, ట్యాంకులు శుభ్రపరచుట, క్లోరినేషన్ చేయుట, ఎస్ డబ్ల్యూపిసి షెడ్ల నిర్వహణ మొదలగు అన్ని కార్యక్రమాలు ఎక్కువ సంఖ్యలో కూలీలను మరియు జేసిబి ట్రాక్టర్ యంత్రాలను వినియోగించి పారిశుద్ధ్య కార్యక్రమాన్ని చేస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి అధికారులు పారిశుద్ధ కార్మికులు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి గ్రామ వీధులలో ర్యాలీ నిర్వహించి బస్టాండు కూడలి వద్ద అధికారులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు మానవహారంగా ఏర్పడి పరిసరాలను మరియు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి వారి వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి రవి నాయక్, పంచాయతి కార్యదర్శి వనిత, సర్పంచ్ లక్ష్మీ మురుగేష్ , ఎంపీటీసీ లక్ష్మమ్మ,మాజీ కో ఆప్షన్ వార్డు సభ్యులు వాజిత్, వార్డు సభ్యులు రంగారెడ్డి,టిడిపి నాయకులు సురేష్, మనోహర్ యుగంధర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, డ్వాక్రా మహిళలు, సచివాలయ సిబ్బంది మరియు ప్రజలు స్వచ్చందగా పాల్గొని నినాదాలు చేస్తూ పరిశుభ్ర రాళ్ళబూదుగూరు కొరకు పిలుపునిచ్చారు.

## శ్రీ సిటీ పోలీసుల ఆధ్వర్యంలో IIIT విద్యార్థుల తో 2K RAN

**జిల్లా ఎస్పీ ఆదేశాలతో**











వరదయ్యపాలెం, సెప్టెంబర్ 24, మనం న్యూస్, ఈరోజు శ్రీ సిటీ పారిశ్రామిక వాడలో డీఎస్పీ పైడేశ్వరరావు ఆధ్వర్యంలో ట్రిబుల్ ఐటీ విద్యార్థులతో కలిసి ఆరోగ్యానికి హాని కలిగించే ప్రమాదకరమైన నిషేధిత మత్తు పదార్థాల (మాదకద్రవ్యాల) వాడకంపై, హెల్మెట్ ప్రయాణిస్తే జరిగే రోడ్డు ప్రమాదాలపై, మహిళా చట్టాలపై, సైబర్ నేరాలపై, అవగాహన కల్పిస్తూ 2%ఖ =ూచీ% చేపట్టారు స్వచ్ఛభారత్ కార్యక్రమం పై కూడా అవగాహన చేపట్టారు  ఈ కార్యక్రమం  శ్రీ సిటీ సీఐ శ్రీనివాసులు, ఎస్సై హరి ప్రసాద్ పర్యవేక్షణలో జరగగా సిబ్బంది పాల్గొన్నారు...

## జ్యూట్(జనుప నార)బ్యాగ్స్ ఉపయోగించండి.

**కుటీర పరిశ్రమను ప్రోత్సహించండి.**

**జ్యూట్ బ్యాగ్ యూనిట్ ను సందర్శించిన బిజెపి నేత గుత్తి త్యాగరాజు**



వరదయ్యపాలెం, సెప్టెంబర్ 24, మనం న్యూస్, వరదయ్యపాలెం శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానం సమీపంలో, బీసీ కాలనీ మొదటి వీధిలో జ్యూట్ బ్యాగ్స్ తయారీని ప్రారంభించారు. చేతి వృత్తులను ప్రధాని నరేంద్ర మోదీ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రోత్సహించడం చూసి జ్యూట్ బ్యాగ్స్ తయారీపై ఆసక్తి కలిగినదని తయారీదారు కే నిరోషా తెలిపారు.ఈ జ్యూట్ బ్యాగ్స్ ఉపయోగించడం ద్వారా పాలితిన్ కవర్స్ ఉపయోగం తగ్గించవచ్చని,తద్వారా పర్యావరణ పరిరక్షణకు తొడ్పడిన వారు అవుతామని,మాకు కూడా ఉపాధి దొరకుతుందని ఆమె అన్నారు.కోరిన సైజులలో బ్యాగ్లు తయారు చేసి ఇవ్వబడునని,శుభ కార్యాల సందర్భంలో ఈ జ్యూట్ బ్యాగ్ లను అనేకమంది ఉపయోగిస్తున్నారని,బ్యాగ్ లు కావలసిన వారు 9959493579 నెంబర్ నందు కే నరేశ్ ను సంప్రదించవచ్చని అన్నారు.బిజెపి నేత గుత్తి త్యాగరాజు మంగళవారం నాడు జ్యూట్ బ్యాగ్స్ తయారీ కేంద్రాన్ని సందర్శించి,వరదయ్యపాలెంలో ఈ ఉత్పత్తిని తయారుచేయడం హర్షించదగ్గ విషయం అని అభినందించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న ముద్ర, విశ్వకర్మ,సూర్య ఘర్ యోజన తదితర సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఇలాంటి చిన్న కుటీర పరిశ్రమలను,ప్రజలు ప్రోత్సహించి,వారి ఉత్పత్తులను కొనుగోలు చేసి,అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఇటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని మరికొంత మంది,వివిధ రంగాలలో తమకున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గుత్తి త్యాగరాజు సూచించారు.

## హెచ్ఎం బదిలీ అయిన రికార్డుల అప్పగించలేదు



**సర్వసభ్య సమావేశంలో దాసుకుప్పం సర్పంచ్ రవిరెడ్డి**

వరదయ్యపాలెం, సెప్టెంబర్ 24, మనం న్యూస్,తిరుపతి జిల్లా సత్యవేడు మండలం దాసుకుప్పం జడ్పి ఉన్నత పాఠశాలలో హెచ్ఎంగా పనిచేసి బదిలీ అయిన జ్యోతి ఇంతవరకు సంబంధిత ఇన్చార్జి హెచ్ఎంకు రికార్డులు అప్పగించ లేదని గ్రామ సర్పంచ్ రవిరెడ్డి ఆరోపించారు.మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ప్రతిమ అధ్యక్షతన ఎంపీడీవో చంద్రశేఖర్ పర్యవేక్షణలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది.ముఖ్యఅతిథిగా జడ్పిటిసి విజయలక్ష్మి హాజరయ్యారు.ఈ నేపథ్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు పలు సమస్యలను ప్రస్తావించారు.దాసుకుప్పం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన జ్యోతి బదిలీ అయి నెల రోజులు పూర్తయిన రికార్డులు అప్పగించలేదని విద్యాశాఖపై జరిగిన చర్చల్లో సంబంధిత గ్రామ సర్పంచ్ రవి రెడ్డి సమదృష్టికి తీసుకొచ్చారు.దీనిపై ఎంఈఓ రవి స్పందిస్తూ ఈ విషయం ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లిందన్నారు.త్వరలోనే దీనిపై చర్యలు ఉంటాయన్నారు.అలాగే తక్కువ సంఖ్యలో పిల్లలు ఉన్న నాలుగు పాఠశాలను సమీప పాఠశాలలోకి కలుపుతున్నామన్నారు.ప్రతి గ్రామంలోనూ పంటలకు సంబంధించిన వివరాలను ఈక్రాప్ చేయడం వల్ల రైతులకు ఇన్సూరెన్స్ సౌకర్యం ఉంటుందని వ్యవసాయ శాఖ చర్చల్లో మండల వ్యవసాయ అధికారి మురళి సభ దృష్టికి తెచ్చారు.50 శాతం సబ్సిడీతో పచ్చరొట్ట విత్తనాలను కూడా పంపిణీ చేయడం జరిగింది అన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి వారంలో మంగళ,బుధవారాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు.75 శాతం సబ్సిడీ ధరలపై జొన్న విత్తనాలను పంపిణీ చేస్తున్నట్టు ఇరుగుళం వెటర్నరీ డాక్టర్ దయాకర్ పేర్కొన్నారు.పశువుల షెడ్లు నిర్మాణం కోసం తొలివిడతగా మండలానికి 40 యూనిట్లు మంజూరు అయిందన్నారు.దాసుకుపం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అవసరమైన అన్ని పరీక్షలు నిర్వహిస్తున్నట్టు వైద్య శాఖ పై జరిగిన చర్చలో సంబంధిత ఎంపిహెచ్ఈఓ సుబ్రహ్మణ్యం సభ దృష్టికి తెచ్చారు.దీంతోపాటు నులిపురుగుల నివారణ మాత్రలను వైద్య సిబ్బంది ఆయా ప్రాంతాల్లో పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు.శ్రీసిటీ పరిధిలోని పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను తీర్చడంతోపాటు చిన్నపాటి మరమత్తు పనులకు నిధులు వెచ్చించడానికి ప్రముఖ క్రికెట్ దిగ్గజం కపిల్దేవ్ ట్రస్ట్ వారు ముందుకొచ్చారని విద్యాశాఖపై జరిగిన చర్చల్లో ఎంఈఓ రవి తెలియజేశారు.ప్రభుత్వ పాఠశాలలో పిల్లల హాజరు శాతం 75 శాతం ఉంటేనే తల్లికి వందనం పథకం వర్తిస్తుందని స్పష్టం చేశారు.ప్రస్తుతం ఆయా లేఔట్లో నిర్మాణానికి సంబంధించి పునాదికే పరిమితమైన వాటిని పూర్తి చేయించడానికి లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని రెవిన్యూ శాఖ చర్చల్లో తహసిల్దారు సుబ్రహ్మణ్యం కోరారు.గడువులోపు పూర్తి కాకపోతే తదుపరి బిల్లులు వచ్చే అవకాశాలు ఉండదన్నారు.మదనంబేడు,పేరడం తదితర ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నట్టు సభదృష్టికి రాగా క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాలపై ఏజెండాతో సమాచారం ఇవ్వాలని చెరివి ఎంపిటిసి రామయ్య అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.తదనంతరం ఎంపీపీ ప్రతిమ మాట్లాడుతూ ప్రభుత్వ అమలు చేస్తున్న వివిధ పథకాలు సంబంధించి లబ్ధిదారుల ఎంపికలో స్థానిక ప్రజాప్రతినిధులు కూడా సమాచారం తప్పనిసరిగా ఇచ్చే బాధ్యత అధికారులపై ఉందన్నారు.దీనిపై ఉదాసీనంగా వ్యవహరిస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. దీనిపై జడ్పిటిసి విజయలక్ష్మి జోక్యం చేసుకొని స్థానిక ప్రజాప్రతితులకు సమాచారం ఇవ్వద్దని ప్రభుత్వ ఆదేశాలు ఏమైనా ఇచ్చిందా అంటూ అధికారులను ప్రశ్నించారు.

ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి ఆయా స్థానిక ప్రజాప్రతినిలకు తెలియజేసే బాధ్యత సంబంధిత సెక్రటరీపై ఉందన్నారు.ఇటువంటివి మళ్లీ పునరావతం అయితే బాధ్యులైన పంచాయతీ సెక్రటరీలకు నోటీసులు ఇవ్వడంతో పాటు చర్యలు కోసం నివేదిక పంపిస్తామని ఆయన హెచ్చరించారు.

అంతకుముందు మండల పరిషత్తు పాలకమండలి కొలువుతీరి మూడేళ్లు పూర్తయిన సందర్భంలో ఎంపీపీ ప్రతిమ,జడ్పిటిసి విజయలక్ష్మి,ఎంపీటీసీలు సర్పంచులతో కలిసి కేక్ కట్ చేసి పంచిపెట్టారు.ఈ సమావేశంలో ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల వైద్యులు చంద్రన్,ఆర్టీసీ డిఎం వెంకటరమణ ఐసిడిఎస్ అధికారిని దేవకుమారి,ఉపాధి ఏపీవో కృష్ణయ్య,వెలుగు ఏపిఎం స్వర్ణలత,అటవీ శాఖ ఏబివో షణ్ముగం,పంచాయతీరాజ్ ఏఈ దేవి ప్రసాద్,పలువురు ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పురాతన భవనాల మరమ్మత్తుల్లకు శ్రీకారం చుట్టిన చిత్తూరు ఎంపీ, ఎమ్మెల్యే..

**పాత భవనాలు, చెరువులు,కాలువలను పరిశీలించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే గురజాల**

**దాతల నుంచి విరాళాల సేకరణ..**

**ఐదు లక్షల చెక్కును విరాళంగా కలెక్టర్ కు అందచేసిన టిడిపి నేత గీర్వాణి చంద్రప్రకాష్**




రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో చి త ్ తూ ్ ర ు సర్వతోముఖాభివృద్దే ధ్యేయంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్ మోహన్ ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పురాతన భవనాలైన పాఠశాలు, కళాశాలలు, ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన నిర్మాణాలు, చెరువులు, కాలువల మరమ్మత్తులకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలోనే చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కాదలిచిన దాతల నుంచి.., విరాళాలను సేకరించేందుకు ఉపక్రమించారు. దాతలు అందించే విరాళాలను

కలెక్టర్ సంయుక్త ఆధ్వర్యంలో తెరిచిన బ్యాంకు ఖాతాలో జమ చేసి.., సేకరించిన సొమ్ముతో ప్రభుత్వ పురాతన భవనాలు, చెరువులు, కాలువల మరమ్మత్తులను చేపట్టనున్నారు.

ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, కూటమి నాయకులు కార్యకర్తలు, జిల్లా కలెక్టర్ తో కలిసి చిత్తూరులోని కట్టమంచి చెరువును, అలాగే వ్యవసాయ మార్కెట్ యార్డులోని పురాతన భవనాలను పరిశీలించారు. ఈ క్రమంలోనే కట్టమంచి చెరువులో చెరువుల మరమ్మత్తుల పనులను ప్రారంభించారు.అనంతరం మరమ్మత్తుల అంశానికి సంబంధించి సమీక్షించారు. ప్రభుత్వ పురాతన భవనాలను ఆధునీకరించడం ద్వారా చిత్తూరు ఖ్యాతిని మరింత ఇనుమడింప చేయడమే గాక.. ప్రజల ఆశయాలనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజలు తమకిచ్చిన అవకాశాన్ని సద్విని చేసుకుంటూ తమ కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తిస్తున్నామని చిత్తూరు ఎంపీ, ఎమ్మెల్యే తెలిపారు. కాగా ఎంపీ, ఎమ్మెల్యే ఇచ్చిన పిలుపుకు స్పందించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత గీర్వాణి చంద్రప్రకాష్.., ప్రభుత్వ పురాతన భవనాల మరమ్మత్తులకు తమ వంతు సహకారాన్ని అందించారు. ఐదు లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ కు అందించి, తాను కూడా చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని చెప్పిన చంద్ర ప్రకాష్, చిత్తూరు అభివృద్ధిలో భాగస్వామ్యం కాదలిచిన దాతలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## శ్రీకాళహస్తి పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ ఆధ్వర్యంలోపర్చూరు వివేక్ గౌడ్ జన్మదిన వేడుక



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 24,మనం న్యూస్.శ్రీకాళహస్తి పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ ఆధ్వర్యంలోపర్చూరు వివేక్ గౌడ్ జన్మదిన వేడుకను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివేక్ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ బాలు ఢిల్లీ బాబు, జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ జిలాని భాష, పట్టణ తెలుగు యువత నాయకులు కోరా రాకేష్, రాజేష్,కాసరం శీను,తదితరులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం







వరదయ్యపాలెం, సెప్టెంబర్ 24, మనం న్యూస్, తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం వరదయ్యపాలెం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యుగంధర్ రెడ్డి ఆ ద , ్ వ ం ్ య ం ల ో నిర్వహించబడింది ప్రతి మంగళవారం బుధవారాలలో వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు మరియు శాస్త్రవేత్తలు, పొలం బాట పట్టి ఆధునిక వ్యవసాయం సాంకేతిక పరిజ్ఞానాన్ని పంట సాగుపై రైతులకు సూచనలు సలహాలు అందజేస్తారని డివిజనల్ అగ్రికల్చర్ ఆఫీసర్ కే సుబ్రహ్మణ్యం తెలిపారు. తక్కువ పెట్టుబడి ఎక్కువ ఉత్పత్తి నికర ఆదాయాన్ని రైతులకు అందించడమే పొలం పిలుస్తుంది కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షులు చిరంజీవి యాదవ్,ఏ ఒ ద్వారకానాథ్, ఏ ఎఫ్ ఓ ప్రవీణ్ కుమార్, వి ఏ ఏ ప్రవీణ్ కుమార్, ఎంపీ ఈవో లు సోనియా, పద్మ ,ప్రశాంత్ రెడ్డి ప్రశాంత్ మార్కెట్ కమిటీ భాస్కర్ వెటర్నటీ డాక్టర్లు గౌరీ నాగేష్ కుమార్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు సుదర్శన్ రెడ్డి నరసరాజు తదితరులు పాల్గొన్నారు.

## సంఘమిత్ర స్వాహా చేసిన 6 లక్షలు ఇప్పించి మాకు న్యాయం చేయండి

**శ్రీసిటీ ఎస్ఐ హరిప్రసాద్ కు డ్వాక్రా సంఘం సభ్యులు పిర్యాదు**



సత్యవేడు, సెప్టెంబర్ 24, మనం న్యూస్: తిరుపతి జిల్లా సత్యవేడు మండలం మల్లవారిపాలెం పడమరకు సంబంధించి ఇంతకు ముందు సంఘమిత్రగా పనిచేసి స్వాహా చేసిన ఆరు లక్షల రూపాయలను మాకు ఇప్పించి న్యాయం చేయాలని పలువురు డ్వాక్రా సంఘం సభ్యులు విన్నవించారు.సోమవారం మల్లవారిపాలెం గ్రామానికి చెందిన డ్వాక్రా సంఘం సభ్యులు శ్రీసిటీ ఎస్ఐ హరిప్రసాద్ ను కలిసి ఈ మేరకు ఫిర్యాదు చేశారు.ఇంతకు మునుపు మల్లవారి పాలెం పడమర సంఘమిత్రగా భాష పనిచేస్తున్నారన్నారు.అయితే శ్రీనిధి,సిఐఎఫ్లో తీసుకున్న రుణాలను అప్పటి సంబంధిత సంఘమిత్ర ద్వారా సభ్యులు చెల్లిస్తూ వచ్చామన్నారు.అయితే తాము చెల్లించిన రుణ వాయిదా సొమ్మును ఆయా ఖాతాల్లో జమ చేయకనే సంఘమిత్ర స్వాహా చేయడం బయటపడిందన్నారు.దీనికి సంబంధించి తమ రుణాలు స్వాహాపై ఏడాది క్రితమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు.అయితే విచారణ జరిపిన అధికారులు స్వాహా చేసిన సొమ్మును సంఘమిత్ర నుంచి బట్టలేకపోయారన్నారు. దీంతో సమస్య పరిష్కారం అవుతుందన్న ఉద్దేశంతో గత సార్వత్రిక ఎన్నికలను బహిష్కరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు.దీనిపై సమాచారం అందుకున్న అధికారులు గ్రామానికి చేరుకుని స్వాహా చేసిన రుణం సొమ్మును రికవరీ చేపిస్తామని, సంఘమిత్రపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఎన్నికల బహిష్కరణ ఉపసంహరించుకున్నామన్నారు.కానీ ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదు అన్నారు. సంఘమిత్ర స్వాహా చేసిన ఆరు లక్షల రూపాయలను రికవరీ చేసి తమకు న్యాయం చేయాలన్నారు.కాగా ఎస్సై హరిప్రసాద్ ను కలిసి ఫిర్యాదు చేసిన వారిలో మల్లవారిపాలెం పడమర డ్వాక్రా సంఘం సభ్యులు లక్ష్మి,సుగుణ,లలిత,బుజ్జమ్మ,లక్ష్మి,మంజుల, రేవతి,గీతమ్మ తదితరులు ఉన్నారు.

## గుండిశెట్టిపల్లిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం




శాంతిపురం మండలం సెప్టెంబర్ 24 మనం న్యూస్ :శాంతిపురం మండలంలోని 30 సొన్నేగానిపల్లి  రైతు సేవా కేంద్రం పరిధిలో గుండి శెట్టిపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం మండల వ్యవసాయ అధికారి ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జి.అప్పోజి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు అధునాతన, సాంకేతిక ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు.పంటలలో చీడపీడల నివారణ కొరకు తీసుకోవాల్సిన చర్యలు గురించి రైతులకు వివరించారు.అనంతరం గుండిశెట్టిపల్లి గ్రామం వద్ద రాగి,బొప్పాయ,వేరుశనగ పంటలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు అనసూయ,సొన్నేగాని పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పుష్ప మంజునాథ్, ఉద్యాన, వ్యవసాయ  పట్టు పరిశ్రమ శాఖల అధికారులు,జేబీఎన్ ఎఫ్, సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువులతో అత్యధిక దిగుబడి




చౌడేపల్లి సెప్టెంబర్ 24 మనం న్యూస్: సేంద్రియ ఎరువులు వాడకంతో పొలాల్లో అత్యధిక దిగుబడి సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారిని జ్యోతి అన్నారు పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని గడ్డం వారిపల్లి పరికిదొన రైతు సేవ కేంద్రాల పరిధిలోని వ్యవసాయ పొలాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు వరిలో ఎరువుల యాజమాన్యం నీటి యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు వరి పంటకు రైతులు యూనియన్ అధికంగా వాడుతున్నారని యూరియా వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులు పచ్చిరొట్ట వాడకాన్ని పెంచుకోవాలని తెలియజేశారు పట్టు పరిశ్రమ శాఖ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రైతులకు వివరించారు మల్బరీ పెంపకంలో మెలకువలను గురించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో సెరికల్చర్ ఏఎస్ఓ రామిరెడ్డి నాయక్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు వెంకటరమణ మార్కెటింగ్ శాఖ వి ఎస్ ఏ చంద్రకళ వి ఏ ఏ ప్రభావతి వేలూరు సుబ్రహ్మణ్యం చంగల్ రాయుడు నారాయణరెడ్డి నీలం రెడ్డి వాసుదేవ రెడ్డి ఈశ్వరయ్య రైతులు పాల్గొన్నారు

## ఉన్నత పాఠశాలలో ఆకస్మికతనిఖీ చేసిన డీఈవో దేవరాజు



చౌడేపల్లి సెప్టెంబర్ 24 మనం న్యూస్: చౌడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌడేపల్లి ను ఆకస్మికంగా జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజులు ఆకస్మిక తనిఖీ చేశారు ఇందులో భాగంగా మధ్యాహ్నం భోజనం నిర్వాహకులకు  సలహాలు సూచనలు ఇచ్చి వంటను నాణ్యతగా చేయాలని సూచించారు పాఠశాల రికార్డులను తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు  ఉపాధ్యాయుల సమావేశాన్ని ఏర్పాటు చేసి అందరికీ తగిన సలహాలను సూచనలను ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కేశవరెడ్డి  తిరుమలమ్మ ప్రధానోపాధ్యాయుడు నాగరాజు రెడ్డి  ఉపాధ్యాయులు మండల సిఆర్పి లందరూ పాల్గొన్నారు



# అంగరంగ వైభవంగా శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు

**ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**

నెల్లూరు, మనం న్యూస్ (కార్పోరేషన్): నెల్లూరు జిల్లా చరిత్రలో కనీవిని ఎరుగని విధంగా శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం నెల్లూరు నగరంలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవ ఏర్పాట్లపై అధికారులతో ఎమ్మెల్యే సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాన్య భక్తులకు పెద్ద పీట వేసేలా అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు పనిచేయాలని సూచించారు. వచ్చే నెల 3 నుంచి 12వ వరకు జరగనున్న శ్రీ రాజ రాజేశ్వరి అమ్మవారి శరన్నవరాత్రుల ఉత్సావాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారులు, ఉత్సవ పర్యవేక్షక కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అందరూ కూడా తమ హొదాలను దేవస్థానం బయటే వదిలివేసి సామాన్య భక్తుడిలా అమ్మవారి సేవలో పాల్గొనాలని సూచించారు. తాను కూడా ఎమ్మెల్యే అనే హొదాని వదిలిపెట్టి అమ్మవారి గుడిలోకి వస్తానని చెప్పారు. సాధారణ భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని, దాతలు వచ్చినప్పుడు ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలకాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా అందరిని కలుపుకొని నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఉత్సవాల పర్యవేక్షణకు 18 మందితో ఉత్సవ కమిటీని వేశామన్నారు. ఈ కమిటీకి చైర్మన్ గా అలహరి విజయ్ కుమార్ ను నియమించినట్లు ఎమ్మెల్యే చెప్పారు. నెల్లూరు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విజయదశమి ముందురోజు అనగా అక్టోబర్ 11వ తేదీ సాయంత్రం 6 గంటలకు అమ్మవారి ఆలయం వద్ద 60 అడుగుల రావణాసురుని కటౌట్ ఏర్పాటుచేసి సామూహికంగా రావణాసుర వధ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. జిల్లా నలుమూల నుంచి ప్రజలందరూ ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన కోరారు. నవరాత్రి ఉత్సవాలకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పలువులు ప్రముఖులను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. భక్తులు, దాతలు, అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు అందరూ సంపూర్ణ సహాయ సహకారాలతో నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు.

అనంతరం నవరాత్రి ఉత్సవాల కమిటీ సభ్యుల పేర్లను ఎమ్మెల్యే ప్రకటించి సత్కరించారు. తదుపరి అమ్మవారి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో నెల్లూరు నగర మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సూర్య తేజ, నగర డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ ఈవో జనార్ధన్ రెడ్డి, ఎస్ ఈ సంపత్ కుమార్, ఆర్డిఓ మలోల, ఉత్సవ కమిటీ చైర్మన్ అలహరి విజయ్ కుమార్, సన్నపురెడ్డి పెంచల్ రెడ్డి, పలువురు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు: మంత్రి నారాయణ



నెల్లూరు, మనం న్యూస్: అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అద్భుతమైన పరిపాలన అందించారని ప్రజలే చెబుతుండడం చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు నగరం 48వ డివిజన్.. ఉయ్యాల కాలువకట్ట తదితర ప్రాంతాల్లో...ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ డివిజన్‌లో పర్యటించారు. డివిజన్‌కు విచ్చేసిన మంత్రికి స్థానిక నాయకులు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అడుగడుగునా శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. డివిజన్‌లో ఇళ్ల వద్దకు వెళ్లిన మంత్రి ప్రజలకు ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను అందజేసి వారితో ఆప్యాయంగా మాట్లాడారు. చిన్నారులను పలకరిస్తూ, పెద్దల యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ... మంత్రి నారాయణ పర్యటన డివిజన్‌లో ఉత్సాహంగా కొనసాగింది.

ఈ సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ...జగన్మోహన్‌రెడ్డి సంవత్సరానికి రూ. 250ల లెక్కన పెంచారని...కానీ చంద్రబాబు ఇచ్చిన మాటని తప్పకుండా ఒకే సారి వెయ్యి రూపాయలు పెంచడాని ఫించనుదారులే ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా రూ.3000 పింఛన్‌ను రూ.4000లకు చేశారని, దివ్యాంగులకు ఏకంగా రూ.6000 పెన్షన్ నగదు ఇస్తున్నామన్నారు. చంద్రబాబునాయుడు ఒక విజన్ ఉన్న నాయకుడన్నారు. అదే విధంగా నిరుద్యోగు యువత కోసం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి 16437 మందికి ఉపాధి కల్పించేవిధంగా చర్యలు తీసుకున్నామన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక 1వతేదే ఉద్యోగస్తులందరికి జీతాలు ఇస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో ఏ రోజు జీతాలు పడుతాయో తెలియని పరిస్థితిలో ఉద్యోగులు పని చేశారని విమర్శించారు. అధికారులు హ్యాపీగా ఉంటేనే పరిపాలన సక్రమంగా ఉంటుందని ఆలోచన చేసే ముఖ్యమంత్రి చంద్రబాబు అని చెప్పారు. ముఖ్యంగా ప్రభుత్వ ఖజానా ఖాళీ అయినా... రూ. 10 లక్షల కోట్లు అప్పులో ఉన్నా...1వతేదీ ఉద్యోగులకి జీతాలు, ఫించనుదారులకు ఫించన్ల పంపిణీ చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని ప్రశంసించారు. అదేవిధంగా గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన రూ.1674 కోట్ల నిధులను రైతులకు ఇవ్వడం జరిగిందని చెప్పారు. కేంద్రప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను గత ప్రభుత్వం దుర్వినియోగం చేసి అభివృద్ధిని మరచిపోతే... కూటమి ప్రభుత్వం రాగానే రూ.1452 కోట్లు పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధులు ఇచ్చి అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు తీయిస్తున్నామన్నారు. పేదవాడు 5 రూపాయలకే కడుపునిండా భోజనం చేసే అన్నక్యాంటీన్లను మూయించి... 2 లక్షల 25వేల మంది పేదల నోటికాడ కూడు తీయించిన శాపమే కొట్టి జగన్‌కు 11 సీట్లకే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. అలాంటి కూటమి ప్రభుత్వం రాగానే పేదలను దృష్టిలో పెట్టుకుని చెప్పిన మాట ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 175 అన్నక్యాంటీన్లను రీఓపెన్ చేశామని తెలియజేశారు. మిగతా క్యాంటీన్లను కూడా ఈ నెలాఖరులోపు పునః ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. అదే విధంగా రూరల్ నియోజకవర్గంలో అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే ప్రజలకు నష్టం సమకూర్చే ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు చేశామని చెప్పారు. ఇలా అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అద్భుతమైన పరిపాలన అందించారని... తామంతా సంతోషంగా ఉన్నామని ప్రజలే చెబుతున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఉయ్యాల కాలువ కట్ట ప్రాంతానికి వచ్చానని..అప్పుడే స్థానికులు పలు సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని గుర్తు చేశారు. త్వరలోనే ఉయ్యాల కాలువ కట్టకు రెండు పక్కల రివిట్ మెంట్ ఏర్పాటు చేసి దీనిపై స్లాబ్ కూడా వేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఆర్థిక పరిస్థితిని బట్టి...ఈ కార్యక్రమాన్ని విడతల వారీగా పనులు చేసి పూర్తి చేస్తామని చెప్పారు. ముఖ్యంగా విద్యుత్ వైర్లతో ప్రాబ్లం ఉందని స్థానికులు చెప్పారని...దానిని కూడా విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడానని...ఇబ్బంది కరంగా వైర్లను భూమిలో నుంచి లాగుతామని అధికారులు చెప్పారని...త్వరలోనే ఆ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఈ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కమిషనర్‌ను మంత్రి ఆదేశించారన్నారు.

అనంతరం కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ...ఇది మంచి ప్రభుత్వం...మంచి మంత్రి పొంగూరు నారాయణ అని అన్నారు. నారాయణ జిల్లాకి మంత్రి అవ్వడం మన అదృష్టమని తెలిపారు. మంత్రి అంటే నారాయణ ఉండాలన్నారు. నిత్యం ప్రజా సమస్యలపైనే ఆయన పోరాటం చేస్తుంటారన్నారు. మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిపై తనదైన శైలిలో సెటైర్లు వేశారు. ఇంకా ఆయన పలు విషయాలను మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# త్వరలో దామవరం ఎయిర్పోర్ట్ పనులు





**యువతకు భారీగా ఉద్యోగాలు కల్పనే ధ్యేయంగా ముందుకు**

**నాయకుల్లా కాదు సేవకుల్లా పని చేస్తున్నాము**

**అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా చంద్రబాబు పాలన**

**కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి వెల్లడి**

కావలి, మనం న్యూస్, సెప్టెంబరు 24: కావలి నియోజకవర్గం లోనీ దామవరంలో ఎయిర్పోర్ట్ నిర్మాణ పనులు చేపట్టబోతున్నట్లు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పేర్కొన్నారు. తద్వారా యువతకు భారీగా ఉద్యోగ కల్పన చేపట్టడమే తమ పాలన ముఖ్య ఉద్దేశం అని, తాము నాయకుల్లా కాదు సేవకుల్లా పని చేస్తున్నామని అందుకే ఇది మంచి ప్రభుత్వం అని ఆయన తెలిపారు. మంగళవారం కావలి పట్టణంలోని 13వ వార్డులో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సందర్భంగా ప్రజలు ఘన స్వాగతం పలికారు. వార్డులో ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ 100 రోజుల పాలన గురించి ప్రజలకు వివరించారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం అందించనున్న పథకాలను కూడా వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 100 రోజుల పాలనలో 100కు పైగా అభివృద్ధి పనులపై దృష్టి పెట్టిన ప్రభుత్వం మన మంచి ప్రభుత్వం అని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగుతుందని తెలిపారు. వృద్ధులకు, అవ్వ తాతలకు పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇవ్వడం, మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7000లు చొప్పున ఇవ్వడం జరిగిందన్నారు. దివ్యాంగులకు పెన్షన్ రూ.6000 కు పెంచడం జరిగిందన్నారు. ప్రజల ఆస్తులను బక్షించే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయడం, నిరుద్యోగులకు మెగా డీఎస్సీను ప్రకటించడం, పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటిన్ లను ప్రారంభించడం జరిగిందన్నారు. దీపావళి నుండి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చే పథకం చేపడుతున్నట్లు తెలిపారు. సూపర్ సిక్స్ అన్ని పథకాలు త్వరలో అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. సంక్షోభంలోనూ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదని తెలిపారు. వ్యాపారాలు వదిలి నేను రాజకీయాల్లోకి రావడం జరిగిందని, నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజాసేవ కొనసాగిస్తున్నాను అని తెలిపారు. కావలి లో ప్రశాంత వాతావరణం కోసం, గంజాయి రహిత కావలి కోసం కృషి చేస్తున్నానని తెలిపారు. నిరంతరం కావలి ని కాపు కాస్తున్నానని తెలిపారు. దామవరం ఎయిర్ పోర్టు, రామాయపట్నం పోర్టు రాకతో నియోజకవర్గం లోని యువతకు 42వేల ఉద్యోగాలు రానున్నాయన్నారు. మరో భారీ పరిశ్రమ కూడా అతి త్వరలో రానున్నదని దానితో కావలి నియోజకవర్గంలోని యువత అందరికీ ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. దామవరం ఎయిర్ పోర్టు భూసేకరణ కోసం రూ. 96 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. తిరుపతి లడ్డును సైతం కల్తీ చేసిన ఘనత గత ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, టీడీపీ నాయకులు కండ్లగుంట మధుబాబు నాయుడు, పోట్లూరి శ్రీనివాసులు, మొగిలి కల్లయ్య, పోతుగంటి అలేఖ్య, పోతుగంటి శ్రీకాంత్, బీజేపీ నాయకులు సీవీసీ సత్యం, కుట్టుబోయిన బ్రహ్మానందం, మంద కిరణ్, సుందరశెట్టి సుజి, జనసేన కావలి ఇంచార్జి అలహరి సుధాకర్, పొబ్బా సాయి విఠల్, సిద్దు, సమ్మను వెంకట సుబ్బయ్య, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కమిషనర్ ను కలిసిన ఈఈ



నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): నెల్లూరు నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ. గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అలహరి శేషగిరి రావు కమిషనర్ సూర్యతేజ ను క్యాంప్ కార్యాలయంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేశారు.

## వరద బాధితుల సహాయార్థం వాకర్స్ అసోసియేషన్స్ దాతృత్వం



నెల్లూరు, మనం న్యూస్: విజయవాడలోని వరద బాధితుల సహాయార్థం నెల్లూరు నగరంలోని పలు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తమ దాతృత్వం చాటుకున్నారు. సీఎం సహాయనిధికి రూ.2,42,200 చెక్కులను జాయింట్ కలెక్టర్ కె కార్తీక్‌కు అందించారు. మంగళవారం ఉదయం జాయింట్ కలెక్టర్ చాంబర్‌లో విఆర్‌సి వాకర్స్ అసోసియేషన్ వారు రూ.లక్ష, ఆర్ఎస్ఆర్ వాకర్స్ అసోసియేషన్ రూ.75వేలు, ఎస్‌పిఎస్ఆర్ జడ్పీ వాకర్స్ అసోసియేషన్ రూ.50వేలు, పుత్తా ఎస్టేట్ వాకర్స్ అసోసియేషన్ రూ.5వేలు, మై వాకర్స్ అసోసియేషన్ రూ.12200ల చెక్కులను విడివిడిగా జేసీకి అందజేశారు. ఈ సందర్భంగా వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకొచ్చిన వాకర్స్ అసోసియేషన్ సభ్యులను జాయింట్ కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు నళినీమోహన్, సుధాకర్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, బలరామయ్యనాయుడు, సుబ్బారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రాఘవరెడ్డి, మెట్టు సుధాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, సుజన, చెంచయ్య, పర్వీన్, దేవరాల సుబ్రహ్మణ్యయాదవ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


## ఎమ్మెల్యే సమక్షంలో పలు వురు టిడిపి లో చేరిక



నెల్లూరు,మనం న్యూస్ : నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 33 వ డివిజన్ వైసిపి నాయకులు, వైసిపి జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ అలగల ప్రభాకర్ , వైసిపి నాయకులు షేక్ సాదిక్, మహిళం భాష, హరి, పవన్ గౌడ్, మీరా, మున్నా, చంద్రశేఖర్, ఫయాజ్, పవిత్ర, నౌషద్, నరేష్, ఇంతియాజ్, ఆన్సర్, వాసు, గణేష్, కరుణాకర్, హరి, సాయి, దేవ, బాబు, మంగళవారం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి , టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మన్నెం పెంచల్ నాయుడు, జలదంకి సుధాకర్, టిడిపి నాయకులు హజరత్ నాయుడు, కటారి వెంకటరమణ, తుమ్మల శ్రీనివాస నాయుడు, శామ్యూల్, కిషోర్ రాజు, నాగేంద్ర సింగ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో చైర్మన్‌గా వేమలపాటి అజయ్ కుమార్

**అభినందనలు తెలియజేసిన దుగ్గిశెట్టి**



నెల్లూరు , మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ టీడ్కో చైర్మన్ గా వేములపాటి అజయ్ కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు హైదరాబాదులోని వేములపాటి అజయ్ కుమార్ నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. టిడ్కో చైర్మన్ పదవి లభించడం పట్ల అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేములపాటికి పదవి వరించడంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా అబ్దుల్ అజీజ్



నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): నెల్లూరు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ను రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ గా నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న అబ్దుల్ అజీజ్ కు వక్ఫ్ బోర్డు చైర్మన్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పదవులు భర్తీ చేసింది. 20 కార్పొరేషన్ చైర్మన్ లను మంగళవారం ప్రకటించగా అందులో వక్ఫ్ బోర్డు చైర్మన్ గా అబ్దుల్ అజీజ్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.దీంతో ఆయన అనుచరులు, అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.

## కార్పొరేషన్ లో డి ఈ లు ఏఇలు బదిలీలు

నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): నెల్లూరు నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగంలో పలువురు డి ఈ , ఏఈలను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. నగర పాలక సంస్థలో డీఈ గా ఉన్న పీవీ . అనిల్ కుమార్ ను ఒంగోలు నగర పాలక సంస్థ కు బదిలీ చేయగా, ఒంగోలు నగర పాలక సంస్థలో డీఈ గా ఉన్న డివి రఘురాం ను నెల్లూరు నగరపాలక సంస్థ డీఈగా బదిలీ చేశారు. ఒంగోలు పబ్లిక్ హెల్త్ డిఇగా ఉన్న ఉన్న ఎన్ వి. రామ్మోహన్ రావు నెల్లూరు నగరపాలక సంస్థ డిఇ గా బదిలీ చేశారు. కావలి మున్సిపాలిటీలో డిఇ గా పనిచేస్తున్న సాయిరాం ను నెల్లూరు నగర పాలక సంస్థ డిఇ గా బదిలీ చేశారు. నెల్లూరు నగర పాలక సంస్థ లో డిఇ గా ఉన్న సిహెచ్ సురేష్ ను ఒంగోలు పబ్లిక్ హెల్త్ క్వాలిటీ కంట్రోల్ డిఈగా బదిలీ చేశారు. అలాగే నెల్లూరు నగరపాలక సంస్థ లో ఎఇలు గా ఉన్న సాయి కృష్ణ ను, వెంకటగిరి మున్సిపాలిటీకి, ఎస్ కె.ఫాజిల్ ను కావలి మున్సిపాలిటీకి, మాధవి ని ఆత్మ కూరు మున్సిపాలిటీకి, ఆర్చిత ను ఒంగోలు నగరపాలక సంస్థ కు ఎఇగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కావలి మున్సిపాలిటీ లో ఎఇగా పని చేస్తున్న డి. షైనీ, తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలో ఎఇగా పనిచేస్తున్న ఎం. భవ్య ను , ఆత్మకూరు మున్సిపాలిటీలో ఎఇగా ఉన్న బి. జిక్కి వెంకట వరలక్ష్మిని, నెల్లూరు నగరపాలక సంస్థ ఎఇలుగా బదిలీ చేశారు.